https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సార్ధ్యంలో చాటింపు
తెలంగాణ దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 17 సంచిక : 278 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ మంగళవారం, ఆగస్టు,4, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

### అయోధ్య ట్రస్ట్‌లో మరో కీలక పరిణామం..

# తప్పుకున్న ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత

- రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ బాధ్యతల నుంచి వైదొలిగిన భయ్యాజీ జోషి
- విరాళాల దొంగతనం వివాదం నేపథ్యంలో ట్రస్ట్‌లో కీలక మార్పులు
- అనారోగ్య కారణాలు చూపుతూ తప్పుకున్న భయ్యాజీ జోషి

అయోధ్య: అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత సురేశ్ భయ్యాజీ జోషి ట్రస్ట్ సంరక్షకుడి బాధ్యతల నుంచి వైదొలగారు. రామ మందిరానికి వచ్చిన విరాళాల దుర్వినియోగం, నిధుల మళ్లింపు ఆరోపణలపై వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ మార్పు చోటుచేసుకోవడం గమనార్హం. అయితే, తాను అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి తప్పుకుంటున్నట్లు 78 ఏళ్ల జోషి స్పష్టం చేశారు. 2026 జూన్ లో వెలుగులోకి వచ్చిన విరాళాల అక్రమాల ఆరోపణలతో ట్రస్ట్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి, ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నగదు కానుకల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి దాదాపు రూ. 80 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివాదానికి నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రా ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేశారు. భయ్యాజీ జోషి 2009 నుంచి 2021 వరకు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం



పనిచేశారు. గతంలో రామజన్మభూమికి సంబంధించిన భూముల కొనుగోళ్లలో అవకతవకల ఆరోపణలు వచ్చినప్పుడు ఆయన్ను ట్రస్ట్ పాట్రన్‌గా నియమించారు. ఆయన పాత్ర ప్రధానంగా తెరవెనుక సలహాలకే పరిమితమైంది. విరాళాల వివాదం పార్లమెంటులోనూ అధికార, విపక్షాల మధ్య తీవ్ర చర్చకు దారితీయగా, పారదర్శక విచారణకు సహకరిస్తామని, విరాళాల నిర్వహణలో సంస్కరణలు చేపడుతున్నామని ట్రస్ట్ ప్రకటించింది.

### బంకిపూర్ ఉప ఎన్నిక..

# తిరుగులేని ఆధిక్యంలో ప్రశాంత్ కిశోర్

- బంకిపూర్ ఉపఎన్నికలో విజయానికి చేరువలో ప్రశాంత్ కిశోర్
- బీజేపీ కంచుకోటలో విరిసిన జన్ సురాజ్ జెండా
- బీజేపీ అభ్యర్థి రెండో స్థానానికి, ఆర్జేడీ మూడో స్థానానికి పరిమితం...

పాట్నా: ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ (పీకే), బీహార్‌లోని బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఘన విజయం దిశగా దూసుకుపోతున్నారు. తాజా సమాచారం ప్రకారం, తన సమీప బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్‌పై ప్రశాంత్ కిశోర్ 19 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. పాట్నాలోని ఏఎన్ కాలేజీలో మొత్తం 36 రౌండ్ల పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. లెక్కింపు ప్రారంభం నుంచి ప్రశాంత్ కిశోర్ స్పష్టమైన ఆధిపత్యాన్ని కనబరిచారు. 28వ రౌండ్ ముగిసే సమయానికి ఆయనకు 59,247 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాకు 39,827 ఓట్లు లభించాయి. దీంతో పీకే సుమారు 19,420 ఓట్ల ఆధిక్యంతో తిరుగులేని స్థితికి చేరుకున్నారు. ఇక ఆర్జేడీ అభ్యర్థి రేఖా కుమారి 13,270 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. గతంలో పాట్నా వెస్ట్ గా పిలవ బడిన బంకిపూర్ నియోజకవర్గం, 1995 నుంచి బీజేపీకి కంచుకోటగా ఉంది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజ్యసభకు ఎన్నిక కావడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. సుమారు మూడు దశాబ్దాల తర్వాత బీజేపీ ఈ స్థానాన్ని కోల్పోతుండటం గమనార్హం. ఈ ఉప ఎన్నికల్లో కేవలం 34.3 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాట్నా పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని ప్రశాంత్ కిశోర్ ఆరోపించినప్పటికీ, ఆయన



భారీ మెజార్టీ దిశగా పయనించడం బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో నితిన్ నబిన్, ఆర్జేడీ అభ్యర్థి రేఖా కుమారిపై 46 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మరోవైపు, గుజరాత్‌లోని మంజల్పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సతేంద్రభాయ్ పటేల్ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి భికాభాయ్ రాబరిపై 30 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మధ్యప్రదేశ్‌లోని దతియా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఘనశ్యామ్ సింగ్ తన సమీప బీజేపీ అభ్యర్థి కంటే 7 వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

### పర్యావరణ పరిరక్షణలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్‌కు

# మదర్ ఇండియా అవార్డ్

### సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ కు అయోధ్య నుండి ఆహ్వానం

హైదరాబాద్, ఆగష్టు3, డీకే చాటింపు:- సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సేవలను గుర్తించిన స్వదేశ్ సంస్థాన్ ఇండియా వారు ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాగర్ కళా భవన్ లో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల కారకమలచే అంద చేయనున్నట్లు తెలియజేస్తూ అంతర్జాలం ద్వారా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర, స్వదేశీ భూషణ్ అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ కు ఆహ్వానం పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ కోసం సంస్థ చేస్తున్న కృషిని గుర్తించి మదర్ ఇండియా 2026 అవార్డు కు తమ(సంస్థ)ను ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు స్వదేశ్ సంస్థాన్ ఇండియా జ్యూరీ కమిటీ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. తమ సంస్థ నిస్వార్థ సేవలకు నిదర్శనం ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని ఈ సందర్భంగా తమను ప్రోత్సహిస్తూ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. సమయాభావం,




రవాణా ఆర్థిక భారం వల్ల అంత దూరం వెళ్ళి అవార్డును అందుకునే అవకాశం లేదన్నారు.

# సీజేపీ నిరసనలు దేశ, రాజ్యాంగ వ్యతిరేకం : ఆర్ఎస్ఎస్

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవలే కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించిన నిరసనలు 'దేశ వ్యతిరేకమైనవని', 'రాజ్యాంగ విరుద్ధమైనవని' రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సంయుక్త ప్రధాన కార్యదర్శిఅతుల్ లిమాయే అభివర్ణించారు. ఈఆందోళనను ఒక 'కేస్ స్టడీ'గా పరిగణించి, దానిపై లోతైన అధ్యయనం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో జరిగిన ఏబీవీపీ కార్యకర్తల సమావేశంలో అతుల్ లిమాయే ప్రసంగించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థుల్లో మొదట వ్యక్తమైన ఆగ్రహం సహజమైనదేనని, అయితే కాలక్రమేణా ఆ ఉద్యమం అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్లిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్ష భావజాలం ఉన్నవేనని లిమాయే ఆరోపించారు. "భారత్ తేరే తుక్డే తుక్డే" వంటి వివాదాస్పద నినాదాలు చేసే బృందాలతో సంబంధమున్న ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా), స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) వంటి సంఘాలు ఈ ఆందోళనల్లో క్రియాశీలకంగా వ్యవహరించాయని ఆయన తెలిపారు. విభిన్న రంగాలకు చెందిన ఇన్ని సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన శక్తులు ఎవరని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు.

## ఇంటి ఇంటికి తిరిగి సర్ ఓటర్ సవరణ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లంకి ధనరాజ్ గౌడ్

మహేశ్వరం, ,ఆగష్టు 3 (డీకే చాటింపు) (ఎస్ఐఆర్ )ప్రక్రియ లో భాగంగా ఓటర్ల సవరణ కార్యక్రమంద్రాక్ష డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని తదితర ప్రాంతాలలో డివిజన్ అధ్యక్షులు నల్లంకి ధనరాజ్ గౌడ్ పాల్గొని ఓటర్ సవరణ కార్యక్రమం నిర్వహించారు.. బ,బిఎల్ఓల తో కలసి ఏన్యూ మరేషన్ ఫారం ఓటర్ నుండి తీసుకోవడం ఓటర్కి ఇవ్వడం జెరిగింది.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును రక్షించుకోవడం, అర్హులైన నూతన ఓటర్లను నమోదు చేసుకోవడం, ఓటరు జాబితాలో తమ పేర్లను తప్పనిసరిగా పరిశీలించుకుని ప్రజాస్వామ్య హక్కును కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి కార్యాచరణను సమీక్షించారు.



# ఇందిరమ్మ ఇండ్లు.. సందేహాలు.. సమాధానాలు..



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రతినిధి (డీకే చాటింపు): హైదరాబాద్‌లోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తక్కువ ఆదాయ వర్గాల (ఎల్ఐజీ) ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకునే గడువు ఈ నెల 10వ తేదీతో ముగుస్తుండటంతో ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సందేహాలను తీర్చుకునేందుకు, కొత్తగా దరఖాస్తు చేసేందుకు, గతంలో ప్రజాపాలనలో అప్లై చేసిలిస్ట్-3లో ఉన్నవాళ్లు నిత్యం అధికారులను కలిసి మాట్లాడి వెళుతున్నారు. ముఖ్యంగా లిస్ట్-3లో ఉన్నవాళ్లు లిస్ట్-2లోకి వచ్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. లిస్ట్-3లో చేరడానికి దారితీసిన కారణాలను వాకబు చేస్తూ సమస్య పరిష్కారం కోసం ఏం చేయాలో తెలుసుకుంటున్నారు.

**ఎక్కువ మంది ఇబ్బందులివే..**

ఎక్కువ మందికి వాళ్ల పేరు మీద లేదా వాళ్ల కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరి పేరు మీద ఫోర్ వీలర్ లేదా ఓపెన్ ప్లాట్ లేదా అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్ ఉన్నట్లు ప్రభుత్వం ఇంతకుముందు చేసిన తనిఖీల్లో తేలడంతో లిస్ట్-3లోకి చేరారు. దీంతో.. తమ పేరు మీద ఉన్న నాలుగు చక్రాల వాహనాలను లేదా ప్లాట్ లేదా ఫ్లాట్లను తొలగించి వేరేవాళ్ల పేరిట రిజిస్ట్రేషన్ చేయించి తాజా సమాచారాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అప్‌డేట్ చేయిస్తున్నారు. ఈ మేరకు దరఖాస్తులు రాసి, వాటికి సంబంధిత రుజువులను జత చేసి మునిసిపల్ ఆఫీసుల్లో, కలెక్టరేట్లలో దాఖలు చేస్తున్నారు.

**నెల రోజుల్లో మళ్లీ తనిఖీలు**

ప్రజలు అందిస్తున్న ఒరిజినల్ అప్లికేషన్లను అధికారులు తీసుకొని, వాటి జిరాక్స్‌ల మీద అధికారిక ముద్ర (తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆఫీస్ సీల్) వేసి పంపిస్తున్నారు.

అయితే.. కలెక్టర్ ఆఫీసుల్లో దాఖలు చేసే దరఖాస్తులను తిరిగి స్థానిక మునిసిపల్ కార్యాలయాలకు పంపిస్తామని, లోకల్ ఆఫీసర్లు నెల రోజుల్లో మళ్లీ వెరిఫికేషన్ చేస్తారని కలెక్టరేట్ అధికారులు చెబుతున్నారు. తమ అర్హతను పున:పరిశీలించాలని కోరుతున్న ప్రజలు ఆయా వివరాలను తనిఖీకి వచ్చే ఆఫీసర్లకు చూపిస్తే సరిపోతుందని, అవకాశం ఉంటే అప్పుడే అప్‌డేట్ చేస్తారని అంటున్నారు.

# ఉచిత చేప,రొయ్య పిల్లల పంపిణీకి రూ.116 కోట్లు మంజూరు

-మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త... -మంత్రి వాకిటి శ్రీహరి కృషితో ఉచిత చేప పిల్లల పంపిణీకి నిధులు మంజూరు... -నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన మత్స్య కారుల సహకార సంఘాలు, మత్స్యకారులు...

నారాయణపేట,(డీకే చాటింపు): రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో రాష్ట్రంలో ఉచిత చేప,రొయ్య పిల్లల పంపిణీకి 2026-2027 ఏడాదికి రూ. 116 కోట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. కాంత కుమార్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో ఉన్న లక్షల మంది మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృషితో ఈ నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత కుమార్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు,మత్స్య సహకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్, దామరగిద్ద సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్, మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు గేట్ హనుమంతు,పి. ఆంజనేయులు,సరోజ, ఆనంద్,రామకృష్ణ,తలారి వెంకటేష్,ఎదురింటి శ్రీనివాసులు,దండు ఉషనప్ప ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి..

## హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఎన్.రవి

కొప్పుల రాజేందర్ (డీకే చాటింపు) హనుమకొండ ప్రజావాణి వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఎన్. రవి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు వినతులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 252 వినతులను అందజేయగా అక్కడే ఉన్న జిల్లా అధికారులు, తహసీల్దార్లను వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఇన్చార్జ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రజావాణి పోర్టల్‌లో ఉన్న వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా



రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# వైసీపీ సీనియర్లలో అసంతృప్తులు



**నెల్లూరు:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటు వెళ్తుందో తెలియడం లేదు. ఆ పార్టీ సీనియర్లలో ఆందోళన అదే. ప్రజా పోరాటాలు చేయడం లేదు. ప్రజా ఆందోళనలు నిర్వహించడం లేదు.. జాతీయస్థాయిలో జరుగుతున్న పెద్ద ఉద్యమాలకు మద్దతు తెలపడం లేదు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చుట్టూ వివాదాలు, కేసులు నడుస్తున్నాయి. అలాగని గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేసులు కావు. ఇందులో నేరుగా కూటమి ప్రభుత్వం కలుగజేసుకోవడం లేదు. కానీ ఒక్క వైసీపీ నేతపై కేసు నమోదు అవుతుంది. అరెస్టుల పర్వం నడుస్తోంది. దీనిపైనే వైసీపీలో సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. వ్యక్తిగత వ్యవహార శైలితో పార్టీని కొంతమంది నేతలు డ్యామేజ్ చేస్తున్నారన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఇది పార్టీ పై ప్రతికూలత చూపుతోందన్న ఆవేదన సీనియర్లలో ఉంది. ఇన్ని రోజులు అధినేత జగన్మోహన్ రెడ్డి ఏం చేసినా ఊరుకున్నామని.. ఇకనుంచి ఊరుకోబోమని వారు చెబుతున్నారు. హెచ్చరించినంత పని చేస్తున్నారు.కొద్ది రోజుల కిందట సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పార్టీలోనే పవర్ఫుల్ నేత ఆయన. మరి ఎందుకు ఆ స్థాయిలో మాట్లాడడం లేదు అని రిపోర్టర్ ప్రశ్నించేసరికి పెద్దిరెడ్డి వింత సమాధానం చెప్పారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదనతో సంకేతాలు ఇచ్చారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని.. తాను అటువంటిదే కోరుకుంటానని.. తమ పార్టీ నేత అంబటి రాంబాబు లా మాట్లాడను అంటూ చురకలు అంటించారు. అయితే అది అంబటి రాంబాబు నువ్వు ఉద్దేశించింది కాదు. తెర వెనుక జగన్ వైఖరిని తప్పు పట్టడమే దాని ముఖ్య ఉద్దేశం. ఒక్క పెద్దిరెడ్డి మాత్రమే కాదు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు లాంటి సీనియర్ నేతలు వైసీపీలో అనవసర వ్యాఖ్యలు చేసే నాయకుల వైఖరిని తప్పుపడుతున్నట్లు తెలుస్తోంది.మొన్నటి వరకు కూటమి ప్రభుత్వం పాత కేసులను తెరపైకి తెచ్చి వెంటాడింది అని వైసిపి ఆరోపించింది. కానీ ఇప్పుడు ఒక్కో నేత అరెస్టు తీరు చూస్తే మాత్రం భిన్నంగా ఉంది. కేసులు నమోదు కావడం వెనుక చూస్తుంటే వ్యక్తిగత వ్యవహార శైలి కనిపిస్తోంది. మాజీ మంత్రి అప్పలరాజు వ్యవహరించిన తీరుతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. తన కుమారుడు బైక్ రైటింగ్ కారణంగా ఓ మనిషి ప్రమాదానికి గురయ్యారు. కానీ అది తన కొడుకు మెడకు చుట్టుకోకుండా మరో వ్యక్తిని బలిపశువు చేయడానికి చూశారు. దానిని కూడా సక్రమంగా హ్యాండిల్ చేయలేకపోయారు. చివరకు ఆయన అరెస్టు కూడా జరిగిపోయింది. పార్టీకి డ్యామేజ్ మిగిల్చింది. తమ్మినేని సీతారాం గురించి అయితే చెప్పనవసరం లేదు. స్పీకర్ గా ఉంటూనే ఒక భూమి యజమాని బతికుండగానే ఆయన వారసుల పేరుతో నకిలీ ధ్రుపత్రాలు సృష్టించి.. తన కుమారుడి పేరుతో నాలుగు కోట్ల విలువైన భూమిని రాయించుకున్నారు.. సామాన్యులు సైతం దీనిని తప్పుపడుతున్నారు.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ కేసుల బారిన పడింది. జోగి రమేష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు 11 మందిపై కోడలు మేఘన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం, గృహహింస, హత్యాయత్నం వంటి ఆరోపణలు చేస్తూ ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. దీంతో జోగి రమేష్ ఫ్యామిలీ కేసుల బారిన పడింది. వీటిని రాజకీయ కక్ష్యలో చూపించే ప్రయత్నం జరుగుతోంది. కానీ ఇది వ్యక్తిగత కేసులు అన్నది ప్రజలకు తెలుసు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజా పోరాటాలు చెయ్యకపోగా ఇలా వ్యక్తిగత వైఖరితో పార్టీని డ్యామేజ్ చేస్తున్నారు అనేది సీనియర్ల అభిప్రాయం. అంతకుమించి జగన్ వారిని వెనుకేసుకు రావడం పై కూడా పార్టీలో భిన్న స్వరం వినిపిస్తోంది. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

# నిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలి

**-అధికారులు తప్పిదంతో ఆగిన రైతు భరోసాను చెల్లించాలి... -భూ నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు జి. వెంకట్రాంరెడ్డి,ధర్మరాజ్, గోపాల్ రెడ్డి... -నారాయణపేట ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా... -ఆర్డీవోకు వినతి పత్రం అందజేత...**

నారాయణ పేట,(డీకే చాటింపు): మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం కొరకై సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం నారాయణ పేట ఆర్డీవో కార్యాలయం ముందు భూ నిర్వాసితుల సంఘం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ధర్నాకు హాజరైన రైతులను ఉద్దేశించి జీ.వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతో ఊట్కూరు, పేరుపళ్ల రిజర్వాయర్ల పరిధిలోని రైతులకు పరిహారం ఇవ్వడం ఆలస్యం అవుతుందన్నారు. నిధులు ఉన్నప్పటికిని గత నెల రోజులకు పైగా అధికారులు తరచూ వాయిదాలు చెబుతూ రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రధానంగా రెవెన్యూ డివిజన్ పరిధిలో ఈ నిర్లక్ష్యం జరుగుతుందని, ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని విడాలన్నారు. నిర్వాసితులకు భూముల పరిహారం సమస్యతో పాటు, కోల్పోయిన ఇతర ఆస్తులు, బోరుబావులు,మోటార్లు, పైపులైన్లు,భారీ వృక్షాలు, పామాయిల్ తోటల రైతులకు పరిహారం అందలేదని చెప్పారు. అలాగే పరిహారం పొందిన భూమి కంటే కాంట్రాక్టర్లు అదనంగా భూముల్ని వాడుకొని పంటలకు నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. మట్టి కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా భూమి కోల్పోయిన మొత్తం సర్వే నంబర్ను హోల్డ్ లో పెట్టి రైతు భరోసా రాకుండా నష్టం కలిగించిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మెమొరండం స్వీకరిస్తూ వారం రోజుల్లో పూర్తిగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.బలరాం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, దామరగిద్ద మండలం మాజీ ఉపాధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,సంఘం నాయకులు నర్సప్ప, కృష్ణయ్య,నరసింహులు, సాయిబన్న,నిడుగుర్తి,లక్ష్మీ పల్లి,బాపూర్,ఊట్కూరు, గడి ముక్కంపల్లి రైతులు పాల్గొన్నారు



# ఢిల్లీ పర్యటనపై జగన్ మైండ్ గేమ్



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేయబోతున్నట్లుగా ప్రచారం జరుగుతున్న ఢిల్లీ పర్యటన , ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాల అపాయింట్‌మెంట్‌లు ఎప్పుడూ అత్యంత ఆసక్తికరమైన రాజకీయ చర్చలకు దారితీస్తున్నాయి. ఇంత వరకూ అపాయింట్ మెంట్ ఖరారైనట్లుగా స్పష్టత లేదు కానీ.. భేటీ ఉంటుందని వైఎస్ఆర్‌సీపీ వర్గాలంటున్నాయి. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. కేంద్ర పెద్దలకు తమపైనే ప్రత్యేక అభిమానం ఉందనే సంకేతాలను కేడర్‌లోకి పంపడంలో వైఎస్సార్‌సీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వస్తోంది. క్షేత్రస్థాయి ప్రచారంలో టీడీపీ, జనసేనలతో బీజేపీ, కేవలం ఎన్నికల పొత్తు మాత్రమే పెట్టుకుంది, కానీ మోదీ-షాలకు జగన్ అంటేనే ప్రత్యేక ఇష్టం అనే భావనను నిలబెట్టే ప్రయత్నం నిరంతరం సాగుతుంటుంది. కూటమి ప్రభుత్వంపై ఫిర్యాదు చేసేందుకు జగన్‌కు మోదీ-షాలు అపాయింట్‌మెంట్ ఇస్తే ఏపీ రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయనేది ఆసక్తికరంగా మారింది.వైఎస్సార్‌సీపీ వ్యూహాన్ని లోతుగా పరిశీలిస్తే.. ఢిల్లీలో కేంద్ర పెద్దల భేటీ లభిస్తే దాన్ని వెంటనే కూటమిపై మైండ్ గేమ్ ఆడేందుకు ఉపయోగించుకుంటుంది. తమ నేతపై కేంద్ర దర్యాప్తు సంస్థల కదలికలు మందగించడానికి, కూటమి ప్రభుత్వం పగటిపూట చేసే విచారణలకు కేంద్రం వద్ద మద్దతు లభించడం లేదని నిరూపించడానికి ఈ అపాయింట్‌మెంట్‌ను ఒక రుజువుగా చూపే అవకాశం ఉంది. జగన్ విజ్ఞప్తులను వినడానికి ప్రధాని లేదా హోంశాఖ మంత్రి సమయం కేటాయిస్తే.. చూశారా! కూటమి ఎన్ని ఆరోపణలు చేసినా కేంద్రం జగన్ మాటకే ప్రాధాన్యం ఇస్తోంది అని క్షేత్రస్థాయిలో జోరుగా ప్రచారం చేసుకోవడం ద్వారా సొంత కేడర్‌లో ధైర్యం నూరిపోసేందుకు వైసీపీకి అవకాశం లభిస్తుంది. ఇక కూటమి పరంగా చూస్తే.. ప్రధాని లేదా హోంశాఖ మంత్రి జగన్‌కు ముఖాముఖి సమయం ఇవ్వడం కూటమి శ్రేణుల్లో సాంకేతికంగా కొంత గందరగోళాన్ని సృష్టించే ముప్పు ఉందనేది కొట్టిపారేయలేని నిజం. ముఖ్యంగా టీడీపీ, జనసేన శ్రేణులు సుదీర్ఘ పోరాటం చేసి సాధించిన చారిత్రాత్మక విజయం తర్వాత, వైసీపీ శ్రేణులకు అంతర్గతంగా పొందే ఒక నైతిక విజయం గా ఇది రూపాంతరం చెందే ప్రమాదం ఉంది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న విచారణలు, అరెస్టులపై జగన్ ఇచ్చే వినతిపత్రాలు ఢిల్లీ స్థాయిలో చర్చనీయాంశమైతే, అది కూటమి ఐక్యత , ప్రభుత్వ ఇమేజ్‌పై స్వల్ప ప్రభావం చూపవచ్చనే ఆందోళన స్థానిక నేతల్లో వ్యక్తమవుతుంటుంది. ఢిల్లీ రాజకీయాల యంత్రాంగాన్ని డీకోడ్ చేస్తే.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అగ్రనాయకత్వం నరేంద్ర మోదీ, అమిత్ షాలు అంత సులభంగా విపక్షాల ట్రాప్‌లో పడే అవకాశాలు లేవని స్పష్టమవుతోంది. రాజకీయ వ్యూహకర్తగా అమిత్ షా వైఖరి ఎప్పుడూ స్పష్టంగా ఉంటుంది. ప్రాంతీయ పార్టీల అంతర్గత కలహాల్లో దూరి తమ మిత్రపక్షాలకు ఇబ్బంది కలిగించే రాజకీయాలకు వారు దూరంగా ఉంటారు. ప్రస్తుతం ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అత్యంత బలమైన మెజారిటీతో, చంద్రబాబు సీఎంగా, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా సుస్థిర పాలన అందిస్తోంది. ఇటువంటి సమయంలో కూటమి ఐక్యతకు హాని కలిగించే లేదా మిత్రపక్షాల్లో అనుమానాలు రేకెత్తించే సంకేతాలను అధిష్టానం ఇవ్వాలనుకోదు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు లేదా మాజీ ముఖ్యమంత్రి సమయం కోరినప్పుడు, నిబంధనల ప్రకారం లేదా సాధారణ ప్రోటోకాల్ ప్రకారం వినతిపత్రాలు స్వీకరించడం కేంద్ర మంత్రుల విధి. అయితే, దాన్ని ప్రత్యేక రాజకీయ సంబంధంగా చిత్రీకరించే వైసీపీ ప్రయత్నాలను అటు బీజేపీ జాతీయ వర్గాలు కూడా గమనిస్తూనే ఉన్నాయి. అందుకే ఒకవేళ అపాయింట్‌మెంట్ ఇచ్చినప్పటికీ, అది కేవలం ప్రజాస్వామ్యబద్ధమైన వినతుల స్వీకరణకే పరిమితమని, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేనలకు ఇచ్చే ప్రాధాన్యతలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టమైన సంకేతాలను బీజేపీ ఇస్తోంది. మోదీ, షాలు ఇచ్చే సాధారణ అపాయింట్‌మెంట్‌ను రాజకీయ ప్రచారానికి వాడుకోవాలని చూసినప్పటికీ, అది కూటమి పునాదులను కదిలించే స్థాయికి వెళ్లకపోవచ్చని భావిస్తున్నారు. చంద్రబాబు రాజకీయ అనుభవం, పవన్ కళ్యాణ్ బీజేపీతో కొనసాగిస్తున్న దృఢమైన బంధం ముందు జగన్ భేటీలు తాత్కాలిక సంచలనాలకే పరిమితమవుతాయి. ఎన్డీయే కూటమి తన పరిపాలనాజెండాతో ముందుకు సాగుతున్నంత కాలం, ఢిల్లీ భేటీల పేరుతో సాగే పొలిటికల్ మైండ్ గేమ్‌లు ఏపీ అసలు రాజకీయ సమీకరణాలను మార్చలేవని ఎక్కువ మంది భావిస్తున్నారు

# జనగామ ప్రజావాణిలో 326 దరఖాస్తులు

**ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ ఆగస్టు 03 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి పసునూరి దేవేందర్ జిల్లాలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,సత్వరమే పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోం తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 326 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, భూముల సర్వే నంబర్ల సవరణ, పాస్‌పుస్తకాల మార్పులు, మ్యుటేషన్, ఇంటి వ్యర్థాల సమస్య తదితర అంశాలపై ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం ఎండోమెంట్ సెల్ కార్యవర్గం ఏర్పాటు



ఎల్బీనగర్, ఆగష్టు3, డీకే చాటింపు:-మహేశ్వరం నియోజకవర్గం లోని బిజెపి ఎండోమెంట్ సెల్ లో బిజెపి ఎండోమెంట్ సెల్ కార్యవర్గం ఏర్పాటులో భాగంగా గన్నోజు చంద్రశేఖర్ ఆచారి బిజెపి ఎండోమెంట్ సెల్ మహేశ్వరం నియోజకవర్గం సహ సమన్వయకర్త గా గన్నోజు చంద్రశేఖర ఆచారి ని నియమించడం జరిగింది ఇందులో డివిజన్ ఇన్చార్జిలు గా 58 భాగంలో బడంగ్పేట్ మున్సిపాలిటీ లో కె.నాగభూషణం మరియు శాఖ రామ్ గోపాల్ ను నియమించడం జరిగింది. అదేవిధంగా 59వ డివిజన్ ఇన్చార్జిగా ఫిరంగి స్వర్ణా చారి ని నియమించడం జరిగింది. ఇందుకుగాను పార్టీ స్టేట్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్య ప్రకాష్ వారిచే నియామక పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధార్మిక, ఆధ్యాత్మిక సేవలను విజయవంతం చేయుటలో ఈ కమిటీ నియమాలను ఆచరిస్తూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ ఆలయాల అభివృద్ధికి భక్తులకు పురజనులకు అందుబాటులో ఉంటూ తమ సేవలు అందించగలని తెలియజేశారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఆగష్టు 4నుండి 6వ తేదీ వరకు నాటక ప్రదర్శనలు...

బెల్లంపల్లి (డీకే చాటింపు )సింగరేణి ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ (హైదరాబాద్) వారిచే బెల్లంపల్లిలోని సింగరేణి కళావేదికలో ఈ నెల ఆగస్టు 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు మందమరి ఏరియా డిజిఎమ్ (పర్సనల్) సిహెచ్. అశోక్ తెలిపారు. ఈ ప్రదర్శనలు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు కళావేదిక బెల్లంపల్లిలో నాటికలుప్రదర్శిం చబడతాయని అన్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు పట్టణ ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు అధికారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 10లక్షల రోడ్డు పనులు ప్రారంభం



బెల్లంపల్లి(డీకే చాటింపు ) బెల్లంపల్లి మున్సిపాలిటీ 4వ వార్డులో యూఐడీఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం బెల్లంపల్లి మున్సిపల్ ఛైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ ఈట కమల , నాయకులు అస్మా షేక్, డికొండ రాజలింగం,నీలి కృష్ణ, పీక లక్ష్మణ్, 4వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ పంగ భరత్,యునస్,ఆసిఫ్‌శ్రీ, మున్సిపల్ డీఈ సుమతి, ఏఈ నికిల్, పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం సహ సమన్వయకర్త గా గన్నోజు చంద్రశేఖర ఆచారి



మహేశ్వరం ఆగష్టు 3 (డీకే చాటింపు) మహేశ్వరం నియోజకవర్గం లోని బిజెపి ఎండోమెంట్ సెల్ లో బిజెపి ఎండోమెంట్ సెల్ కార్యవర్గం ఏర్పాటులో భాగంగా ఈరోజు గన్నోజు చంద్రశేఖర్ ఆచారి బిజెపి ఎండోమెంట్ సెల్ మహేశ్వరం నియోజకవర్గం సహ సమన్వయకర్త గా గన్నోజు చంద్రశేఖర ఆచారి ని నియమించడం జరిగింది ఇందులో డివిజన్ ఇన్చార్జిలుగా 58 భాగంలో బడంగ్పేట్ మున్సిపాలిటీ లో కె.నాగభూషణం మరియు శాఖ రామ్ గోపాల్ ని నియమించడం జరిగింది 59వ డివిజన్ ఇన్చార్జిగా ఫిరంగి స్వర్ణా చారి ని నియమించడం జరిగింది ఇందుకుగాను పార్టీ స్టేట్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్య ప్రకాష్ గారి వారిచే నియామక పత్రం అందించడం జరిగింది.

## రోడ్ల పై ఇసుక మేటలను తొలగించిన మున్సిపల్ చైర్మెన్ స్వాతి రమేష్...



బెల్లంపల్లి (డీకే చాటింపు ) ఇటీవల కురిసిన వర్షాలతో బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ కి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన ఇసుక మేటలు, పేరుకుపోయిన మట్టిని జేసీబీ సహాయంతో తొలగించి చదును చేయించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్, మరియు కౌన్సిలర్స్ రహదారిపై ఏర్పడిన ఇసుక మేటలు, పేరుకుపోయిన మట్టి వల్ల ప్రమాదాలు జరగకుండా తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు చింతల వసంత,బేతి శ్రావణ్, నాయకులు నీలి కృష్ణ,పీక లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు..

## రాయలసీమలో బంగారు గనులు



**తిరుపతి :** కర్నూలు జిల్లా జొన్నగిరిలోని బంగారు గనిలో విజయవంతంగా బంగారం ఉత్పత్తి మొదలైంది. దీంతో రాష్ట్రంలో మరో భారీ బంగారు గని అభివృద్ధికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది.. చిత్తూరు జిల్లా చిగురుగుంట-బి. సొనత్తం బంగారు గనులను దక్కించుకునేందుకు ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ఈ-వేలంలో పాల్గొనేందుకు సిద్ధమైంది. ఈ గనుల్లో సుమారు 22 లక్షల టన్నుల బంగారు ఖనిజ నిల్వలు ఉన్నట్లు అంచనా. మొత్తం 12,500 కిలోల వరకు బంగారం వెలికితీసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ గనులను నేరుగా ఏపీఎండీసీకి రిజర్వ్ చేయాలని కేంద్రాన్ని కోరేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయత్నాలు ప్రారంభించింది. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. ఏపీకి ఆర్థికంగా భారీగా స్థాయిలో మేలు జరిగే అవకాశాల ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. చిగురుగుంట-బి సొనత్తంలో 22లక్షల టన్నుల బంగారు ఖనిజ నిల్వలున్నట్లు అధికారులు గుర్తించారు. టన్ను ఖనిజాన్ని తవ్వితీసి శుద్ధి చేస్తే సగటున 5.64గ్రాముల బంగారం వస్తుందని అంచనా వేశారు. దీంతో ఈ గని నుంచి 12,500 కిలోల బంగారాన్ని వెలికితీయొచ్చునని అధికారులు భావిస్తున్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి:సర్పంచ్ వంగ రాములు

బెల్లంపల్లి (డీకే చాటింపు )మండలం లోని తాళ్ళగురజాల గ్రామ పంచాయతీ గ్రామసభలో సర్పంచ్ వంగ రాములు,మాట్లాడుతూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాలని తెలిపారు. చిన్నారులకు సెల్‌ఫోన్లు ఇవ్వకుండా క్రీడలకు ప్రోత్సహించాలని,ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గ్రామస్థులకు పిలుపునిచ్చారు. కార్యదర్శి,ప్రసాద్,వార్డు సభ్యులు,ఎన్ ఎస్ యూ ఐ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
మంగళవారం, ఆగస్టు,4, 2026

# అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి

ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి-2026? (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరు?' ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్సి, ఎస్టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింది. దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక "ఘోర ప్రమాదం"గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే-2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సి, ఎస్టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండవే ఇందుకు ప్రధాన కారణం. యూనివర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో 'ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఓ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి.

విలేకరులు కావలెను

రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన

డీకే చాటింపు
తెలంగాణ దినపత్రిక

డీకే సారథ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించండి:
సెల్ : 9603754136 - 7386287837

# తెలంగాణలో కాంగ్రెస్ ముందున్న సవాళ్లు



జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి విషయంలో చోటుచేసుకున్న పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చలకు తెర లేపాయి. తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం, పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నానని ప్రకటించడం, అదే సమయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ ఆయనకు ఫోన్ చేసి ఢిల్లీకి చర్చలకు ఆహ్వానించడం? ఈ పరిణామాలన్నీ రాష్ట్ర కాంగ్రెస్ అంతర్గత సమీకరణాలను, అధికార రాజకీయాల నడతలను, భవిష్యత్ వ్యూహాలను ప్రశ్నార్థకంగా నిలబెట్టాయి.

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి కేవలం స్థానిక సంస్థలోని ఒక హోదా మాత్రమే కాకుండా, ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ ప్రభావం, నాయకత్వ సమన్వయం, కేడర్ మనోభావాల ప్రతిబింబంగా మారింది. జీవన్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం కలిగిన నేత. ఎమ్మెల్యేగా, మంత్రిగా, శాసనసభలో ప్రతిపక్ష ధ్వనిగా తన ముద్ర వేశారు. కాంగ్రెస్ పార్టీ బలహీన దశల్లో కూడా పార్టీ పట్ల విశ్వాసం కోల్పోకుండా నిలిచిన నాయకుల్లో ఆయన ఒకరు. 2014లో తెలంగాణ ఏర్పాటుకు అనంతరం కాంగ్రెస్ ఎదుర్కొన్న రాజకీయ సంక్షోభాల్లోనూ, 2018లో భారీ పరాజయానంతరం పార్టీ పునర్నిర్మాణం లోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన నేతలకు సముచిత గౌరవం లభిస్తుందనే అంచనాలు సహజమే. అయితే జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి విషయంలో ఆయనకు ఎదురైన అనుభవం ఆ అంచనాలను దెబ్బతీసిందనే భావన ఆయన అనుచరుల్లో వ్యక్తమవుతోంది.

జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య, పార్టీల బలం, కౌన్సిలర్ల సమీకరణాలు? ఈ అంశాలు చైర్‌పర్సన్ ఎన్నికలో కీలక పాత్ర పోషించాయి. స్థానికంగా కాంగ్రెస్ కౌన్సిలర్లు మెజారిటీకి చేరువలో ఉన్నా, ప్రత్యక్ష ఎన్నికల తర్వాత రాజకీయ చర్చలు, మైత్రి యత్నాలు, క్రాస్ ఓటింగ్ అనుమానాలు వంటివి వాతావరణాన్ని ఉద్రిక్తం చేశాయి. ఈ సందర్భంలో భాజపా, భారాసా, కాంగ్రెస్ మధ్య స్థానిక స్థాయిలో జరిగిన సంప్రదింపులు కూడా ప్రాధాన్యం సంతరించు కున్నాయి. ముఖ్యంగా భారాసా నుంచి గెలిచి తరువాత సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్‌కు అనుకూలంగా పని చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ప్రాధాన్యత జీవన్ రెడ్డి వర్గాన్ని కలవరపరిచాయి. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నేతను పక్కనపెట్టి, ఇటీవల చేరిన నాయకుడికి అవకాశమిస్తే కేడర్‌లో ఏ సందేశం వెళ్తుందన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఇక్కడ ఒక కీలక అంశం రాజకీయ పునర్వ్యవస్థీకరణ. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలు విస్తరణ వ్యూహాన్ని అనుసరించడం సహజం. ఇతర పార్టీల నుంచి నాయకులను ఆకర్షించడం, స్థానిక బలాలను సమీకరించడం, ఎన్నికల లాభనష్టాలను దృష్టిలో పెట్టుకోవడం? ఇవి అధికార రాజకీయాల భాగం. అయితే ఈ ప్రక్రియలో పాత కేడర్ మనోభావాలు దెబ్బతినకుండా చూడటం కూడా సమానంగా అవసరం. జీవన్ రెడ్డి అసంతృప్తి ఈ సమతౌల్యం లోపించిందనే సంకేతాన్ని ఇస్తోంది. జీవన్ రెడ్డి "పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నాను" అని చెప్పడం కేవలం భావోద్వేగ వ్యాఖ్య కాదు; అది ఒక రాజకీయ హెచ్చరికగా కూడా చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో పార్టీ మార్పులు కొత్త విషయం కావు. గత దశాబ్దంలో అనేక మంది నేతలు తమ రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పార్టీలను మార్చారు. అధికార పార్టీ వైపు ఆకర్షణ సహజమైతే, అసంతృప్తి కారణంగా ప్రతిపక్ష వైపు మొగ్గు చూపడం కూడా జరిగిందే. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి నిర్ణయం కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మక అంశంగా మారింది. అయితే అదే సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన స్పందన పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. కే.సి. వేణుగోపాల్ ఫోన్ చేసి ఢిల్లీకి ఆహ్వానించడం ద్వారా కేంద్ర నాయకత్వం ఈ అంశాన్ని చిన్నదిగా తీసుకోవడం లేదని స్పష్టమైంది. ఇది రెండు సందేశాలను ఇస్తోంది. మొదటిది? జీవన్ రెడ్డి పార్టీకి విలువైన నాయకుడు అన్న గుర్తింపు. రెండవది? రాష్ట్ర స్థాయి సమన్వయంలో లోపాలున్నాయన్న అవగాహన. ఢిల్లీలో జరిగే చర్చలు కేవలం జగిత్యాల అంశానికే పరిమితం కాకుండా, తెలంగాణ కాంగ్రెస్‌లో నాయకత్వ సమీకరణాలు, అధికార పంపిణీ, భవిష్యత్ ఎన్నికల వ్యూహాలపై దృష్టి సారించే అవకాశముంది.

సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు లభించిన ప్రాధాన్యం కూడా రాజకీయంగా పరిశీలించ దగిన అంశం. భారాసా నుంచి గెలిచి, తరువాత సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్‌కు అనుకూలంగా పనిచేస్తున్న నాయకుడికి అవకాశమివ్వడం ద్వారా ప్రభుత్వం స్థానిక స్థాయిలో తన ప్రభావాన్ని బలోపేతం చేయాలని భావించిందనే వాదన ఉంది. రాజకీయాల్లో స్నేహ శత్రుత్వాలు శాశ్వతం కావు; ప్రయోజనాలు శాశ్వతం. ఈ దృష్టిలో చూస్తే, సంజయ్ కుమార్‌ను సమీకరించడం ఒక వ్యూహాత్మక నిర్ణయంగా కనిపించవచ్చు. కానీ అదే సమయంలో జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేతకు గౌరవం ఇవ్వకపోతే దీర్ఘకాలిక అసంతృప్తి ఏర్పడే ప్రమాదం ఉంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ అంతర్గత సమన్వయం కీలకం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయానికి అనేక మంది సీనియర్ నాయకుల కృషి కారణమైంది. జిల్లాల వారీగా బలమైన నాయకత్వం లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం తగ్గే అవకాశం ఉంటుంది. జగిత్యాల వంటి ప్రాంతాల్లో జీవన్ రెడ్డి ప్రభావం గణనీయమని స్థానిక రాజకీయ వర్గాలు అంగీకరిస్తున్నాయి. ఆయన అనుచరుల సంఖ్య, కేడర్‌పై పట్టుదల, సామాజిక వర్గాల మద్దతు? ఇవి పార్టీకి ఆస్తులే. జీవన్ రెడ్డి పార్టీ మారతారా? కాంగ్రెస్ లోనే కొనసాగుతారా? అన్న ప్రశ్నలకు తక్షణ సమాధానం ఇవ్వడం కష్టం. రాజకీయంగా చూస్తే ఆయనకు మూడు మార్గాలు ఉన్నాయి. మొదటిది? పార్టీలోనే కొనసాగుతూ తన అసంతృప్తిని చర్చల ద్వారా పరిష్కరించుకోవడం. రెండవది? సక్రియ రాజకీయాల నుంచి కొంత దూరంగా ఉండడం. మూడవది? ఇతర పార్టీ ఆహ్వానం స్వీకరించడం. అయితే గత అనుభవాలను పరిశీలిస్తే జీవన్ రెడ్డి కాంగ్రెస్ సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. కాబట్టి వెంటనే పార్టీ మార్పు జరిగే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. ఢిల్లీ చర్చల ఫలితమే దీనిపై స్పష్టతనిస్తుంది. ఈ పరిణామం మరో కోణాన్ని కూడా వెలుగులోకి తీసుకొస్తోంది? అధికార రాజకీయాల్లో గుర్తింపు, గౌరవం, భాగస్వామ్యం అన్న మూడు అంశాలు సమానంగా ఉండాలి. కేవలం పదవులు పంచడమే కాకుండా, నిర్ణయ ప్రక్రియలో సీనియర్ నేతలకు స్థానం కల్పించాలి. లేకపోతే అసంతృప్తి బయట పడటమే కాకుండా, కేడర్‌లో నిస్సహాయత పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, పరిషత్ పోటీలు, భవిష్యత్ లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్‌కు ఏకత అవసరం. సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు లభించిన ప్రాధాన్యం కూడా రాజకీయంగా పరిశీలించ దగిన అంశం. భారాసా నుంచి గెలిచి, తరువాత సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్‌కు అనుకూలంగా పనిచేస్తున్న నాయకుడికి అవకాశమివ్వడం ద్వారా ప్రభుత్వం స్థానిక స్థాయిలో తన ప్రభావాన్ని బలోపేతం చేయాలని భావించిందనే వాదన ఉంది. రాజకీయాల్లో స్నేహ శత్రుత్వాలు శాశ్వతం కావు; ప్రయోజనాలు శాశ్వతం. ఈ దృష్టిలో చూస్తే, సంజయ్ కుమార్‌ను సమీకరించడం ఒక వ్యూహాత్మక నిర్ణయంగా కనిపించవచ్చు. జగిత్యాల చైర్‌పర్సన్ వివాదం తాత్కాలికమేనా, లేక దీర్ఘకాలిక ప్రభావం చూపే పరిణామమా అన్నది రాబోయే రోజుల్లో తెలుతుంది.

## తులసి.. ప్రకృతి ప్రసాదించిన అద్భుతవరం

తులసి మొక్క.. దాని ఆకులు, కాండం, వేరు భాగాలతో సహా ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంది. ఇది కేవలం ఒక మొక్క మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఒక వరం. తులసి ఒక అడాప్టోజెన్ వలె పనిచేస్తుంది. ఇది శరీరాన్ని ఒత్తిడికి అనుగుణంగా మార్చుకోవడానికి.. మానసిక సమతుల్యతను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. తులసి మొక్కలో పోషకాలతోపాటు అపారమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. హిందూ సంస్కృతిలో పవిత్రమైనదిగా పూజిస్తారు. తులసి ఆకులు, కాండం, వేరుతో సహా అన్ని భాగాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తులసిని అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు.. ఇది మీ శరీరం ఒత్తిడికి అనుగుణంగా, మానసిక సమతుల్యతను ప్రోత్సహించే ఒక సహజ పదార్థం. శరీరం సాధారణ స్థితికి తీసుకు రావడానికి సహాయపడే ప్రత్యేకమైన మూలికల మొక్కగా అభివర్ణిస్తారు.. ఆధునిక జీవనశైలిలో పెరిగిన ఒత్తిడిని తగ్గించడంలో ఇది చాలా సహాయపడుతుంది. అందుకే.. దీనిని ఔషధ గుణాలకు నిలయంగా పేర్కొంటారు.. ఉదయాన్నే తులసి ఆకులు రెండు తిన్నా.. టి లేదా కషాయం తాగినా మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.. తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి, హానికరమైన విష రసాయనాల నుండి రక్షిస్తాయి. కొన్ని పరిశోధనల ప్రకారం.. తులసి క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. తులసి సారం గాయాలను వేగంగా నయం చేయగలదని, వాటి బలాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, శోధ నిరోధక, అనాల్జెసిక్ (నొప్పి నివారణ) లక్షణాలతో, ఇది అంటువ్యాధులకు, గాయాలకు వ్యతిరేకంగా సమర్థవంతంగా పోరాడుతుంది. నోటి పూతలు, కెలాయిడ్లు, పెరిగిన మచ్చలు, మొటిమలను కూడా నివారించడంలో తులసి తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో తులసి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రీ-డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి, తులసి మొక్కలోని పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.

# రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే చరిత్ర క్షమించదు




రాష్ట్రంలో మన భారత రాజ్యాంగ పీఠిక అభాసు పాలవుతున్నది. పౌరుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వేదన కలిగిస్తున్నది. బాధ్యతాయుత ప్రభుత్వం చేయాల్సిన పని ఇలా కానే కాదు. రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలన కాళరాత్రులను ప్రజల జీవితాల్లోకి ప్రవహింప చేస్తున్నది. చట్టం ముందు అందర్నీ సమానంగా చూస్తామని, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పిస్తామని ప్రమాణం చేసిన నాయకులు వాటిని గాలికొదిలేస్తున్నరు. ఎవ్వరూ చెప్పినా..

ఎంత చెప్పినా.. ప్రజల గగ్గోలు పెడుతున్నా... గోడు గోడమని గోస పడుతున్నా కనీసం కనికరించడం లేదు. ఎప్పుడు ఎవరి ఇండ్లు కూల్చేస్తారో తెలియదు. నివాసాలు ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ ఇతరుల కోసం తరాలకు తరాలు ఆస్తులు కోల్పోవడాన్ని రాజ్యాంగం సమర్థిస్తుందా? ఇక్కడి పేదలను నిలువునా ముంచుతామని అంటే నిర్దేశిత చట్ట నియామాలు మౌనంగా ఉంటాయా? ఎలాంటి అభివృద్ధి అయినా సరే విధ్వంసం, విస్తాపనకు ప్రత్యామ్నాయాలు లేనే లేవా? ఈ తీరులో పాలకులు ఎందుకు ఆలోచించడం లేదు? మూసీ సుందీకరణ కోసం సుమారు యాభై కిలోమీటర్ల మేర లక్షలాది నివాసాలను ధ్వంసం చేస్తామని అంటే ఎట్లా ఊరుకోవాలి? చిన్నచిన్న పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్న బడుగు జీవుల గూళ్లను చెదరగొడ్తామంటే ఎట్లా? మధ్యతరగతి వారి జీవితపు కలం సొంత ఇల్లు. బ్యాంకు లోన్లు తీసుకొని ఏండ్లకు ఏండ్లు కిస్తీలు కట్టుకుంటున్న వారి ఆశలను అడియాశలు చేస్తామంటే ఎట్లా? ప్రైవేటు రంగంలో జీవన భద్రతకు గ్యారెంటీ లేదు. అప్పుల మధ్యనే జీవితం సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి రేపటి నుంచే మీ ఇండ్లు ఉండవు పోండి! అంటే వారు ఎక్కడ తలదాచుకోవాలి? జీవితం అల్లకల్లోలం అవుతున్నట్టే కదా? తాజాగా సంగారెడ్డిలో హైడ్రా కూల్చివేతల గురించి మీడియాలో వీడియోలు చూస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. కూల్చే యంత్రానికి హృదయం లేదు. ఎప్పుడు ఎక్కడ హైడ్రా పేరుతో బుల్డోజర్లు వస్తాయో తెలియని భయానక వాతావరణం నేడు రాష్ట్రంలో కన్పిస్తూ ఉన్నది. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రజల ముందు ఉంచింది. ఏడో గ్యారెంటీగా భావప్రకటనా స్వేచ్ఛను కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రజల ఆస్తులు కూలుస్తామని ఎనిమిదో గ్యారెంటీని చెప్పకుండా దాచుకున్నది. ఇప్పుడు తమ రహస్య ఎజెండాను అమలు చేస్తున్నదనే అనుమానం ప్రజల్లో కలిగేలా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ వ్యవహార శైలి గురించి మరింత నిర్దుష్టంగా చెప్పాలంటే భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హామీ అయిన ఆర్టికల్ 19, 21తో పాటు చట్టబద్ధమైన ఆస్తి హక్కును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నది. తమ జీవన భద్రతకు ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాల్సి ఉంటుంది. 1973లో సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. అదే కేశవానంద భారతీ కేసుగా చరిత్రకెక్కింది. పౌరుల హక్కుల కంటే పార్లమెంట్, అసెంబ్లీ చేసిన చట్టాలు మహోన్నతమైనవి ఏమీ కాదని చెప్పింది. హైడ్రాపై అసెంబ్లీ ఆమోదముద్ర వేయించుకున్నంత మాత్రాన ప్రజల ఆస్తులను, వారి గౌరవ ప్రదమైన జీవితాలను ధ్వంసం చేసేహక్కు చట్టసభలకు ఉంటుందా? ప్రజల జీవితాలకు రక్షణ లేకుండా చేయాలని చట్టాలు చెప్తున్నాయా.? ప్రభుత్వం వహరిస్తున్న తీరు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధం కాదా? 1960-80 మధ్య కాలంలో భారత రాజ్యాంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న సందర్భం. ఎస్ఆర్ బొమ్మై కేసు, కేశవానంద భారతి కేసుతోపాటు చాలా కేసుల్లో న్యాయస్థానాలు చొరవ తీసుకోవ డం వల్ల భారత ప్రజాస్వామ్య సజీవతకు బీజం పడింది. అంతేకాదు పౌరులు గౌరవప్రదంగా, నిర్భయంగా జీవించే ధైర్యాన్ని కూడా న్యాయ స్థానాలు కల్పించాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహ రిస్తున్న తీరుపై కోర్టులు మొట్టికాయలు వేసినా తన తీరు మార్చుకో వడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చీ రాగానే కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇది ఇటీవల పరాకాష్టకు చేరింది.

ఖమ్మం జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న వెలుగుమట్లలో పేదలకు చెందిన వందలాది నివాసాలను ధ్వంసం చేసింది. ప్రజల పట్ల ప్రేమ లేకపోవడమే ఇందుకు కారణమా? లేకపోతే చట్టాల పట్ల గౌరవం లేకపోడవే కారణమా? తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ తమది ప్రజాస్వామ్యయుత నేపథ్యం అని చెప్పకుంటుంది. కానీ చర్యలు మాత్రం దానికి భిన్నంగా ఉంటాయి. భవిష్యత్తు అభివృద్ధి కోసమని గడిచిన ఏడు దశాబ్దాలుగా ఇక్కడి పేదలకు జీవనాధారమైన భూములు కోల్పోయారు. ఎక్కడెక్కడి వారో ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్నారు. స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక్కడి వారు మాత్రం మౌలిక సదుపాయాల కోసమని, నైట్‌మార్కెట్ కోసమని నివాసాలను, భూములను కోల్పోతున్నారు. మన రాజ్యాంగం ఇచ్చిన హామీ ప్రకారం ఎవరైనా ఎక్కడైనా జీవించొచ్చు, వ్యా పారాలు చేసుకోవచ్చు. నివాసాలు ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ ఇతరుల కోసం తరాలకు తరాలు ఆస్తులు కోల్పోవడాన్ని రాజ్యాంగం సమర్థిస్తుందా? ఇక్కడి పేదలను నిలువునా ముంచుతామని అంటే నిర్దేశిత చట్ట నియామాలు మౌనంగా ఉంటాయా? ఎలాంటి అభివృద్ధి అయినా సరే విధ్వంసం, విస్తాపనకు ప్రత్యామ్నాయాలు లేనే లేవా? ఈ తీరులో పాలకులు ఎందుకు ఆలోచించడం లేదు? మూసీ సుందీకరణ కోసం సుమారు యాభై కిలోమీటర్ల మేర లక్షలాది నివాసాలను ధ్వంసం చేస్తామని అంటే ఎట్లా ఊరుకోవాలి? చిన్నచిన్న పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్న బడుగు జీవుల గూళ్లను చెదరగొడ్తామంటే ఎట్లా? మధ్యతరగతి వారి జీవితపు కలం సొంత ఇల్లు. బ్యాంకు లోన్లు తీసుకొని ఏండ్లకు ఏండ్లు కిస్తీలు కట్టుకుంటున్న వారి ఆశలను అడియాశలు చేస్తామంటే ఎట్లా? ప్రైవేటు రంగంలో జీవన భద్రతకు గ్యారెంటీ లేదు. అప్పుల మధ్యనే జీవితం సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి రేపటి నుంచే మీ ఇండ్లు ఉండవు పోండి! అంటే వారు ఎక్కడ తలదాచుకోవాలి? జీవితం అల్లకల్లోలం అవుతున్నట్టే కదా? తాజాగా సంగారెడ్డిలో హైడ్రా కూల్చివేతల గురించి మీడియాలో వీడియోలు చూస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. కూల్చే యంత్రానికి హృదయం లేదు. కానీ పైనుంచి ఆదేశాలిచ్చే వారికి, వాటిని అమలు చేసే వారికి హృదయం ఉంటుంది కదా? అది పనిచేయడం లేదు ఎందుకు? లేకపోతే అధికారానికి కండ్లు ఉండవు, సంపదకు ఆత్మ ఉండదనే నానుడిని నిజం చేస్తున్నారా? ఎవరెట్లా అనుకున్నా తాము అనుకున్న విధంగా ముందుకెళ్తామనే ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారా? కాంగ్రెస్ పాలనలో కూల్చడం తప్పా నిర్మించడం ఎక్కడైనా ఉన్నదా? కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమున్నదని భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు.

# సింగిల్ డేలో రూ. 13 లక్షల కోట్లు కొల్లగొట్టిన ఎలాన్ మస్క్!




ప్రపంచ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఒక అద్భుతం ఆవిష్కృతమైంది. ప్రముఖ వ్యాపార దిగ్గజం, స్పేస్ఎక్స్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే మొట్టమొదటి 'ట్రిలియనీర్' గా రికార్డు సృష్టించారు. స్పేస్ఎక్స్ సంస్థ నాస్‌డాక్ స్టాక్ మార్కెట్లో పబ్లిక్ ఇష్యూకి వచ్చిన తరుణంలో మస్క్ సంపద ఊహించని స్థాయికి చేరింది. అయితే ఒక్కటంటే ఒక్క ట్రేడింగ్ రోజులోనే మస్క్ నికర విలువ ఏకంగా 164.8 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 13.7 లక్షల కోట్లు) పెరిగింది. ఇది అంతకుముందు రోజుతో పోలిస్తే 14.71 శాతం ఎక్కువ.

ఎలాన్ మస్క్ ఈ ట్రిలియన్ డాలర్ల మైలురాయిని దాటడానికి జూన్ 12న జరిగిన స్పేస్ఎక్స్ ఐపీఓ వేదికైంది. రాకెట్లు, శాటిలైట్లు, ఏఐ సాంకేతికతలో దూసుకుపోతున్న స్పేస్ఎక్స్ కంపెనీ.. తన పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా రికార్డు స్థాయిలో 75 బిలియన్ డాలర్లను మార్కెట్ నుంచి సమీకరించింది. ఫోర్బ్స్ అంచనా ప్రకారం మస్క్ ఆస్తి 780 బిలియన్ డాలర్లు. అప్పట్లోనే ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న ధనవంతుడి ఆస్తి (300 బిలియన్ డాలర్లు) కంటే మస్క్ మూడు రెట్లతో ముందున్నారు. శుక్రవారం స్టాక్ మార్కెట్ ఓపెన్ కాగానే లెక్కలన్నీ మారిపోయాయి. కేవలం స్పేస్ఎక్స్‌లోనే మస్క్ వాటా విలువ 866 బిలియన్ డాలర్లకు చేరింది. దీనికి టెస్లా, ఇతర ఆస్తులు తోడవడంతో ఆయన మొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లను దాటి, ప్రస్తుతం 1.3 ట్రిలియన్ డాలర్ల వద్ద స్థిరపడింది. ప్రపంచ చరిత్రలో ఏ ఒక్క వ్యక్తి కూడా ఒకే రోజులో ఇంతటి భారీ సంపదను ఆర్జించకపోవడంతో, ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్లో ఎక్కడ చూసినా ఎలాన్ మస్క్ పేరే మారుమోగిపోతోంది. ఇదే సమయంలో ఆదివారం ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన చేశారు. అంతరిక్ష రంగంలో దూసుకుపోతున్న తన 'స్పేస్ఎక్స్' సంస్థ రాబోయే 2030 నాటికి ఏకంగా 1 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ. 83 లక్షల కోట్లు) ఆదాయాన్ని ఆర్జించబోతోందని ప్రకటించారు. ఆయన చేసిన ఈ ప్రకటనతో వారాంతంలో వాల్ స్ట్రీట్ స్టాక్ మార్కెట్ విశ్లేషకుల్లో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. అయితే ఈ టార్గెట్ ఎంత భారీదో అర్థం కావాలంటే కంపెనీ ప్రస్తుత ఆదాయాన్ని చూడాల్సిందే. 2025 ఆర్థిక సంవత్సరంలో స్పేస్ఎక్స్ మొత్తం ఆదాయం కేవలం 18.7 బిలియన్ డాలర్లు మాత్రమే. పైగా ఈ సంస్థ ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి లాభాలను కూడా నివేదించలేదు. ఇటువంటి తరుణంలో మస్క్ ఏకంగా 1 ట్రిలియన్ డాలర్ల రెవెన్యూ టార్గెట్‌ను ప్రకటించడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. మస్క్ ప్రకటనతో మార్కెట్‌లో జోష్ కనిపిస్తున్నప్పటికీ, పెట్టుబడిదారులు కాస్త అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ విశ్లేషకులు, పోర్ట్‌ఫోలియో మేనేజర్లు హెచ్చరిస్తున్నారు.

## ఆర్‌బీఐ న్యూ రూల్స్... బ్యాంకు కస్టమర్లకు భారీ ఊరట



బ్యాంకులో రుణం తీసుకునే సమయంలో లేదా క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు మీకు అవసరం లేకపోయినా బీమా పాలసీలు, పెట్టుబడి పథకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి ఎదురైందా? ఇకపై అలాంటి పరిస్థితులకు చెక్ పడనుంది. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు, ఆర్థిక ఉత్పత్తుల తప్పుడు విక్రయాలను అరికట్టేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఖీఃఎ) కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. 2026 జూన్ 15న విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం, బీమా పాలసీలు, పెట్టుబడి ఉత్పత్తులు, రుణాలకు సంబంధించిన అదనపు పథకాలను వినియోగదారులపై బలవంతంగా రుద్దకూడదు. ఏ ఆర్థిక ఉత్పత్తినైనా విక్రయించే ముందు దాని ప్రయోజనాలు, నష్టాలు, రుసుములు, నిబంధనల గురించి పూర్తి సమాచారాన్ని వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది.

వినియోగదారుల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా లేని ఉత్పత్తులను విక్రయించడం, తప్పుదారి పట్టించే సమాచారం ఇవ్వడం లేదా సరైన సమ్మతి లేకుండా ఉత్పత్తులను విక్రయించడం "మిస్-సెల్లింగ్"గా పరిగణించబడుతుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. డిజిటల్ బ్యాంకింగ్ సేవల్లో వినియోగదారులను తప్పుదోవ పట్టించే "డార్క్ ప్యాటర్న్స్" వినియోగాన్ని కూడా ఆర్‌బీఐ నిషేధించింది. డార్క్ ప్యాటర్న్స్ అంటే వినియోగదారులకు పూర్తి అవగాహన లేకుండా ఒక సేవకు అంగీకరించేలా చేసే డిజైన్ పద్ధతులు. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో ఇటువంటి పద్ధతులను ఉపయోగించకూడదు. అలాగే, వినియోగదారులను తప్పుదోవ పట్టించే అంశాలు లేవని నిర్ధారించుకునేందుకు తమ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను క్రమం తప్పకుండా సమీక్షించాల్సి ఉంటుంది. ఇకపై ఏదైనా ఆర్థిక ఉత్పత్తిని విక్రయించే ముందు వినియోగదారుల నుంచి స్పష్టమైన, పూర్తి సమాచారంతో కూడిన సమ్మతిని పొందడం తప్పనిసరి. వినియోగదారుడు ఇప్పటికే అంగీకరించాడని ఊహించి ఉత్పత్తులను విక్రయించకూడదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. వినియోగదారుల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా లేని ఉత్పత్తులను విక్రయించడం, తప్పుదారి పట్టించే సమాచారం ఇవ్వడం లేదా సరైన సమ్మతి లేకుండా ఉత్పత్తులను విక్రయించడం "మిస్-సెల్లింగ్"గా పరిగణించబడుతుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. డిజిటల్ బ్యాంకింగ్ సేవల్లో వినియోగదారులను తప్పుదోవ పట్టించే "డార్క్ ప్యాటర్న్స్'' వినియోగాన్ని కూడా ఆర్‌బీఐ నిషేధించింది. అంతేకాకుండా, వినియోగదారుల సమ్మతికి సంబంధించిన రికార్డులను బ్యాంకులు భద్రపరచాలి. అదనపు ఉత్పత్తులు లేదా సేవలను కొనుగోలు చేయమని ఒత్తిడి చేయడం కూడా నిబంధనల ఉల్లంఘనగా పరిగణించనున్నట్లు తెలిపింది. తప్పుడు విక్రయం జరిగినట్లు నిర్ధారణ అయితే, సంబంధిత బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ..

కస్టమర్ కి డబ్బు తిరిగి చెల్లించాల్సి రావచ్చు. ఉత్పత్తి విక్రయాన్ని రద్దు చేసిన విషయాన్ని కూడా వినియోగదారుడికి తప్పనిసరిగా తెలియజేయాల్సి ఉంటుంది.

లమార్కెటింగ్ కాల్స్, ప్రచార సందేశాల నుంచి వైదొలగేందుకు వినియోగదారులకు సులభమైన మార్గాన్ని అందించాలని ఆర్‌బీఐ సూచించింది. వినియోగదారుల అభీష్టానికి విరుద్ధంగా ప్రమోషనల్ కమ్యూనికేషన్లు పంపకూడదని స్పష్టం చేసింది. కస్టమర్ కి డబ్బు తిరిగి చెల్లించాల్సి రావచ్చు. ఉత్పత్తి విక్రయాన్ని రద్దు చేసిన విషయాన్ని కూడా వినియోగదారుడికి తప్పనిసరిగా తెలియజేయాల్సి ఉంటుంది.

## బంగారం ధరలు ఢమాల్.. బుధవారం బంగారం ధరలు ఇవే....



పశ్చిమాసియాలో నెలకున్న పరిస్థితులు తగ్గుముఖం పట్టాయి. దీంతో బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ప్రపంచ వ్యాప్తంగా బులియన్ మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోనవతూ వస్తోంది. ధరలు గత వారం రోజుల పాటు నింగిని తాకాయి. అయితే ఇరాన్-అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరిందనే వార్తల మధ్య డాలర్ బలం పుంజుకుంది. దీంతో బంగారం నుంచి పెట్టుబడులు డాలర్ వైపు మళ్లాయి. ఈ నేపథ్యంలోనే పసిడి ధరలు కాస్త తగ్గి సామాన్యులకు ఊరటనిచ్చాయి. జూన్ 17, బుధవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము ఉనీశ్రీట ధర రూ.27 తగ్గి రూ.15,110 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.25 తగ్గి రూ.13,850 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.21 తగ్గి రూ.11,332 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.15,11,000 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.2,500 తగ్గి రూ. 13,85,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.2,100 తగ్గి రూ.11,33,200 వద్ద ట్రేడ్ అవుతోంది.హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది. విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది.చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,53,060 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,40,300 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,17,500 గా నమోదైంది. ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది. ఈ నేపథ్యంలోనే పసిడి ధరలు కాస్త తగ్గి సామాన్యులకు ఊరటనిచ్చాయి. జూన్ 17, బుధవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము ఉనీశ్రీట ధర రూ.27 తగ్గి రూ.15,110 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.25 తగ్గి రూ.13,850 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.21 తగ్గి రూ.11,332 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.15,11,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

## తక్కువ ధరకు విమాన టికెట్లు.. ఎయిర్ ఇండియాలో కొత్త కేటగిరీ




విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా దేశీయ ప్రయాణికుల కోసం కొత్తగా 'బేసిక్' ఛార్జీల కేటగిరీని ప్రవేశపెట్టింది. ఎంపిక చేసిన దేశీయ మార్గాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ కొత్త ఫేర్ ద్వారా తక్కువ ధరలో టికెట్లు అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కేటగిరీలో ప్రయాణించే వారికి ఉచిత భోజనం అందుబాటులో ఉండదు. అయితే 15 కిలోల చెక్డ్ బ్యాగేజ్, 7 కిలోల క్యాబిన్ బ్యాగేజ్ అనుమతి యథాతథంగా కొనసాగుతుంది. టీ లేదా కాఫీ వంటి పానీయ సేవలు మాత్రం అందుబాటులో ఉంటాయని సంస్థ తెలిపింది. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ప్రయాణికులకు 'వాల్యూ', 'క్లాసిక్', 'ఫ్లెక్స్' అనే ఫేర్ కేటగిరీలు అందుబాటులో ఉండగా, వాటితో పాటు 'బేసిక్'ను కూడా చేర్చింది. ధరకు ప్రాధాన్యం ఇచ్చే ప్రయాణికులు అవసరమైన సేవలను మాత్రమే ఎంచుకునేలా ఈ కొత్త విధానాన్ని రూపొందించినట్లు సంస్థ వెల్లడించింది. ప్రయాణానికి 24 గంటల ముందువరకు ప్రయాణికులు అదనపు చెల్లింపుతో భోజనాన్ని ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. షెడ్యూల్ మార్పులు జరిగితే ముందుగా బుక్ చేసిన భోజనాన్ని కొత్త విమానానికి బదిలీ చేయడం లేదా అందుబాటులో లేకపోతే పూర్తి రీఫండ్ ఇవ్వడం జరుగుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది.

దేశీయ మార్కెట్లో తక్కువ ధరల విమానయాన సంస్థల నుంచి పెరుగుతున్న పోటీ, నిర్వహణ వ్యయాల పెరుగుదల నేపథ్యంలో ఎయిర్ ఇండియా ఈ 'అన్‌బండిల్డ్' మోడల్‌ను తీసుకొచ్చింది. ప్రస్తుతం ఎంపిక చేసిన మార్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ఈ సేవపై ప్రయాణికుల స్పందనను పరిశీలించిన తర్వాత భవిష్యత్ విస్తరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు సంస్థ వెల్లడించింది. 2024లో ప్రవేశపెట్టిన స్మార్ట్ ఫేర్ వ్యవస్థను మరింత సరళీకృతం చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

ఎయిర్ ఇండియా ఈ కొత్త ఫేర్‌ను ఎంపిక చేసిన దేశీయ మార్గాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ధరలను తగ్గించేందుకు భోజనాన్ని ఐచ్ఛికంగా మార్చే ప్రయత్నం గత కొన్ని నెలలుగా చర్చల్లో ఉండగా, ఇప్పుడు అధికారికంగా అమలులోకి తీసుకొచ్చింది. పరిశ్రమ వర్గాల అంచనా ప్రకారం, ఈ మార్పుతో టికెట్ ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించే అవకాశం ఉంది.

## సూచీలకు కొనుగోళ్ల అండ.. వరుసగా మూడో రోజూ లాభాల్లోనే

వరుసగా రెండ్రోజులు లాభాల్లో కదలాడిన దేశీయ సూచీలు బుధవారం కూడా సానుకూలంగానే మొదలయ్యాయి. పశ్చిమాసియాలో తిరిగి శాంతి నెలకొనడం, హోర్ముజ్ నుంచి చమురు సరఫరా సజావుగా సాగడానికి మార్గం సుగమం కావడం అంతర్జాతీయ మార్కెట్లలో జోష్ నింపింది. క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి (94.32) బలపడడం దేశీయ సూచీలకు సానుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా మూడో రోజు కూడా లాభాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (76,808)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ అదే జోరు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా మూడో రోజు కూడా లాభాల్లో కదలాడుతున్నాయి.

ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 251 పాయింట్ల లాభంతో 77,059 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 76 పాయింట్ల లాభంతో 24,065 వద్ద కదలాడుతోంది (బబినీఇఎ ఎజీతీఎవబి నివలిబ బినీటజీఎ). సెన్సెక్స్, నిఫ్టీలో బ్లూస్టార్, డిక్సన్ టెక్నాలజీస్, వోల్టాస్, ట్రెంట్, సీజీ కన్స్యూమర్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి.

లోథా డెవలపర్స్, ఒబెరాయ్ రియాల్టీ, సమ్మన్ క్యాపిటల్, సుప్రీమ్ ఇండస్ట్రీస్, ఫోర్టిస్ హెల్త్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 30 పాయింట్ల లాభంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 218 పాయింట్లు ఆర్జించింది.



# తెరపైకి జెన్జీ క్యాబినెట్

# అవకాశం తనకే అంటున్న అనిరుధ్ రెడ్డి



**మహబూబ్ నగర్,** : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ, ప్రక్షాళన ఊహాగానాలతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కూడా రేసులోకి వచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, నూతనంగా విస్తరించే క్యాబినెట్‌లో తనలాంటి యువ ఎమ్మెల్యేలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పాలనలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు యువ రక్తానికి మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన అవసరం ఉందనే చర్చ క్షేత్రస్థాయిలో నడుస్తోందని గుర్తుచేశారు. బహుశా జెన్ జీ ఉద్యమాలు జరుగుతున్నాయి కాబట్టి.. తనను జెన్ జీ ఖాతాలో వేసుకోవాలని ఆయన చెబుతున్నట్లుగా ఉంది.ప్రజాకాంక్షలకు అనుగుణంగా నూతన మంత్రివర్గ ఏర్పాటు జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని అనిరుధ్ రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే యువ నాయకులను మంత్రులుగా చూడాలని తమ నియోజకవర్గాల ప్రజలతో పాటు రాష్ట్ర యువత కోరుకుంటోందని స్పష్టం చేశారు. పాలనలో మరింత వేగం పెంచేందుకు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు యువ నాయకత్వం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మంత్రివర్గ పదవుల కేటాయింపు మరియు విస్తరణ అనేది పూర్తిగా కాంగ్రెస్ అధిష్టానం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు. పార్టీ విజయం కోసం, ప్రభుత్వం బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి మరియు ఏఐసీసీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, శాసనసభ్యుడిగా తాను దానికి సంపూర్ణంగా కట్టుబడి ఉంటానని తెలిపారు. అధిష్టానం ఇచ్చే ఏ బాధ్యతనైనా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే రెడ్డిసామాజికవర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో మల్ రెడ్డి రంగారెడ్డి, బోధన్ సుదర్శన్ రెడ్డితో పాటు చాలా మంది రేసులో ఉన్నారు. కొత్తగా అనిరుధ్ రెడ్డి కూడా రేసులోకి వచ్చారు.పంచాయతీ ఎన్నికల్లో సొంత ఊరులోనూ పార్టీని గెలిపించలేకపోయిన అనిరుధ్ రెడ్డి.. పవన్ కల్యాణ్ పై విమర్శలు చేయడానికి.. ఆంధ్రా సెంటిమెంట్ రెచ్చగొట్టడానికి వివాదాస్పద కామెంట్లు చేయడంలో మాత్రం ఎప్పుడూ ముందుంటారు. 21 ఏళ్లకే పోటీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సంచలనాత్మక ప్రతిపాదనతో జాతీయ స్థాయిలో సరికొత్త రాజకీయ చర్చకు తెరలేపారు. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్న కనీస వయస్సు పరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నుంచి ఒక జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆగస్టు మొదటి వారంలో తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదిస్తామని ప్రకటించారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి అడుగుపెట్టడం ద్వారా జెన్-జీ' యువత ఐటీ, విద్యాశాఖల మంత్రులుగా, సీఎంలుగా, చివరకు ప్రధానిగా దేశాన్ని సమర్థవంతంగా నడపగలరని రేవంత్ రెడ్డి అభిప్రాయం. 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశం ఇవ్వడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం.. చట్టసభల్లో యువతరానికి ప్రాతినిధ్యం పెరగడం. భారతదేశంలో జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువత ఆకాంక్షలకు, వారి సమస్యలకు తగ్గట్లు విధాన నిర్ణయాలు రూపుదిద్దుకోవడానికి ఇది దోహదపడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , స్టార్టప్‌లు, గ్రీన్ ఎనర్జీ, గిగ్ ఎకానమీ వంటి ఆధునిక అంశాలపై 21-25 ఏళ్ల యువతకు ఉన్నంత స్పష్టమైన అవగాహన, డిజిటల్ విజన్ వయోవృద్ధులైన సాంప్రదాయ రాజకీయ నాయకులకు ఉండకపోవచ్చు. అంతేకాకుండా, 18 ఏళ్లకే ఓటు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత, పెళ్లిళ్లకు చట్టబద్ధత ఉన్నప్పుడు.. తమ నియోజకవర్గాన్ని ఏలే నాయకుడిని ఎన్నుకునే అర్హత ఉన్న యువతకు నేరుగా చట్టసభల్లోకి వెళ్లే హక్కు ఎందుకు ఉండకూడదనే వాదన అత్యంత సమంజసంగా అనిపిస్తుంది.నాణేనికి మరోవైపు చూస్తే ఇందులో కొన్ని తీవ్రమైన ప్రతికూలతలు కూడా ఉన్నాయి. 21 ఏళ్ల వయస్సు అనేది శారీరకంగా, మానసికంగా ఎదుగుతున్న కాలం. చట్టసభల్లో కోట్లాది రూపాయల బడ్జెట్ నిర్ణయాలు, సంక్లిష్టమైన చట్టాల రూపకల్పన, అడ్మినిస్ట్రేటివ్ ఒత్తిడిని తట్టుకోవడానికి రాజకీయ పరిణతి , అనుభవం అత్యంత అవసరం. ఈ వయస్సులో భావోద్వేగ నిర్ణయాలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. మరో ముఖ్యాంశమేమిటంటే.. సాధారణ కుటుంబాల నుంచి వచ్చే 21 ఏళ్ల యువతకు ఎన్నికల ఖర్చులు, ప్రచారం తట్టుకోవడం అసాధ్యం. ఫలితంగా ఈ సడలింపు వల్ల నిజమైన సామాన్య యువత కంటే వంశపారంపర్య రాజకీయాలు మచేసే బడా నాయకుల పిల్లలు, వారసులు మరింత చిన్న వయస్సులోనే సులువుగా పదవులు ఆక్రమించేందుకు ఇది ఒక రెడ్ కార్పెట్ గా మారే ప్రమాదం ఉంది.ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. బ్రిటన్ , జర్మనీ, ఆస్ట్రేలియా వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో 18 లేదా 21 ఏళ్లకే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉంది. మన దేశంలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటికే 21 ఏళ్ల వయోపరిమితి అమల్లో ఉంది. స్థానిక సంస్థల స్థాయిలో విజయవంతమైన ఈ మోడల్‌ను చట్టసభలకు విస్తరించడం ఒక రకంగా ప్రజాస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అడుగు. అయితే, కేవలం వయస్సు తగ్గించడమే కాకుండా.. నేరమయ రాజకీయాలకు దూరంగా ఉండేలా, యువతలో సరైన నాయకత్వ లక్షణాలు, సమాజంపై అవగాహన పెంచేలా శిక్షణ ఇచ్చే వ్యవస్థలు కూడా ఏర్పడాల్సి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన ఈ పొలిటికల్ డిమాండ్ జాతీయ స్థాయిలో యువతను ఆకట్టుకోవడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీని జెన్-జీ ప్రతినిధి గా నిలబెట్టడానికి వేసిన పక్కా స్కెచ్‌గా కనిపిస్తోంది.

# తీవ్ర వర్షభావ పరిస్థితులతో నీటి కష్టాలు

**హైదరాబాద్,** : తెలంగాణ రాష్ట్రంలో భీమా నది పరిసర ప్రాంతాల్లో పరిస్థితులు దారుణంగా మారాయి. కర్ణాటక రాష్ట్రం నిర్మించిన రోడ్-కమ్-బ్యారేజీల వల్ల తెలుగు రాష్ట్రాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఒక్కో బ్యారేజీ 1.5 టీఎంసీ నీటిని నిల్వ చేస్తుందని చెబుతున్నప్పటికీ, వాస్తవానికి 3 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణా నది కూడా ఈ పరిస్థితిని అనుభవిస్తోంది, దీంతో పాలమూరు జిల్లాలో పంటలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ప్రస్తుత కరవు పరిస్థితుల్లో, సాగు మరియు తాగు నీటికి కూడా కష్టాలు తప్పవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడం, పంటల సాగు ప్రశ్నార్థకంగా మారడం రైతులకు కష్టాలను తెచ్చిపెడుతోంది. తొలకరి చినుకులు పడుతున్నా, రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు. నారాయణపేట జిల్లా తంగిడిగి వద్ద కృష్ణా మరియు భీమా నదుల సంగమం ద్వారా రాష్ట్రంలోకి నీటిని ప్రవేశపెట్టడం జరుగుతోంది. కర్ణాటక ప్రభుత్వం 7 రోడ్-కమ్-బ్యారేజీలను నిర్మించడంతో, ఈ ప్రాంతంలో నీటి నిల్వ సమస్యలు పెరిగాయి. గూడూరు, చిగనూరు, కందల్లి, యాద్గిర్, సన్నత్తి, నీలోగి, గానుగాపూర్ వంటి ప్రాంతాల్లో ఈ బ్యారేజీలు నిర్మించబడ్డాయి.ఈ బ్యారేజీల నిర్మాణం వల్ల కృష్ణా నదిపై గిరిజాపూర్, గూగల్, తింతిని బ్యారేజీల ద్వారా పెద్ద ఎత్తున నీటిని నిల్వ చేయడం జరుగుతోంది. ఈ బ్యారేజీల సామర్థ్యం 1.5 టీఎంసీగా చెబుతున్నా, వాస్తవానికి 3 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. గతంలో ఇనుప షీట్లు ఉపయోగించి నీటిని నిల్వ చేసేవారు, ఇప్పుడు హైడ్రాలిక్ గేట్లు మరియు రబ్బర్లు ఉపయోగించి నీటిని అడ్డుకుంటున్నారు. కర్ణాటక ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్-కమ్-బ్యారేజీలు నిర్మించడం, తెలుగు రాష్ట్రాలకు నష్టాన్ని కలిగిస్తోంది. ఈ పరిస్థితులు కొనసాగితే, సాగు మరియు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పాలమూరు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



కనీవినీ ఎరుగని కరవు

ప్రపంచంపై ప్రకృతి తీవ్రంగా దాడి చేస్తోందని తెలంగాణ వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గత 150 సంవత్సరాలలో ఎన్నడూ చూడని తీవ్ర కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడం వల్ల దేశానికి రావాల్సిన నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయిందని, దాంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. దీని ప్రభావం వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల వరకు ఉండే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో సరైన వర్షాలు కురవవని ఐఎండీ మరియు అంతర్జాతీయ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు.వచ్చే నెలలో కురిసే స్వల్ప వర్షాలు కేవలం మెట్ట పంటలకు మాత్రమే ఉపయోగపడతాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేయడం చాలా కష్టతరమని స్పష్టం చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ సమయంలో, తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీల పనితీరును పరిశీలించేందుకు 6 ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని, ఇవి వారం రోజుల పాటు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు.

# గ్రాస్ రూట్ కు దూరంగా కవిత...




**హైదరాబాద్,** : మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకే నే ఏడుస్తున్నా" అనే నానుడి తెలంగాణ రాజకీయాల్లో అచ్చం సరిపోతుంది. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలు విన్నప్పుడు ప్రతి ఒక్కరికీ ఇదే నిజమనిపిస్తుంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు గురించి, లాభనష్టాల గురించి లోతుగా లెక్కలు వేసుకున్న తర్వాతే కేటీఆర్ విద్యార్థులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. కానీ కవిత మాత్రం ఆ మాత్రం ధైర్యం కూడా చేయలేకపోయారు. దాదాపు నెలరోజులుగా ఢిల్లీలో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నా, ఆ పోరాటాలు ఎంతో ఉద్రిక్తంగా మారినా ఆమె ఎప్పుడూ మొక్కుబడిగా స్పందించారే తప్ప విద్యార్థులకు నిజమైన అండగా నిలబడే ప్రయత్నం ఎన్నడూ చేయలేదుఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు పూర్తిగా ముగిసిన తర్వాత మీడియా ముందుకు వచ్చి తాపీగా మాట్లాడడం ఆమె వైఫల్యానికి నిదర్శనం. ఆ సమయంలో ఊరుకుంటే బాగుండేది కానీ ఆమె అనవసరమైన విమర్శలకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు విద్యార్థులతో కలిసి శనివారం సాయంత్రం భారీ ర్యాలీలో పాల్గొనడాన్ని ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల విజయాన్ని స్వయంగా తన ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థులు ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ కొత్త నాటకాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పోరాటాలు చేయకుండా కేవలం మాటలతో కాలక్షేపం చేసే నాయకులకు ఇటువంటి విమర్శలు చేయడం పరిపాటిగా మారింది.కాంగ్రెస్ పార్టీకి మొదట్నుంచీ విద్యార్థుల విషయంలో స్పష్టమైన వైఖరి ఉంది. ఆ పార్టీ ఎలాంటి ఉద్దేశ్యాలు కలిగి ఉన్నప్పటికీ ఈ ఆందోళనలకు బహిరంగంగానే తన సంఘీభావం తెలిపింది. పార్లమెంటు లోపల, బయట విద్యార్థుల తరపున గట్టిగా పోరాడింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, మంత్రులు, ఆ పార్టీ సీనియర్ నేతలు అందరూ విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు నిర్వహించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు కూడా ప్రత్యక్షంగా నిరసనల్లో పాల్గొన్నారు. కనుక విద్యార్థుల ఆందోళనలలో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక భాగస్వామి అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కష్టకాలంలో విద్యార్థులకు అండగా ఉన్న పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేవలం ప్రజలకోసం పోరాడే వారికే ఉంటుంది. ఈ సుదీర్ఘ ఆందోళనలకు పూర్తిగా దూరంగా ఉండిపోయిన కల్వకుంట్ల కవిత, విద్యార్థులకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని ఆక్షేపించడం చూస్తే అసలు విషయం అర్థమవుతుంది. ఈ రాజకీయ క్రెడిట్ అంతా తనకు దక్కలేదు, కేవలం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందనే తీవ్రమైన బాధతోనే ఆమె ఈవిధంగా మాట్లాడినట్లు స్పష్టంగా అనిపిస్తుంది. ప్రజల సమస్యల కంటే రాజకీయ లబ్ధి, క్రెడిట్ కోసమే బీఆర్ఎస్ నాయకులు పాకులాడుతున్నారనే విమర్శలకు ఈ ఘటన మరో ఉదాహరణగా నిలిచింది. కష్టపడి పనిచేసే వారికే ఫలితం దక్కుతుందనే కనీస సత్యాన్ని గ్రహించలేక కవిత ఇలాంటి విమర్శలు చేయడం ద్వారా తన రాజకీయ అపరిపక్వతను మరోసారి బయటపెట్టుకున్నారు.సొంత పార్టీ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో ప్రజల్లో ఉంటుంటే, అధ్యక్షురాలి హోదాలో ఉన్న కవిత మాత్రం కేవలం మాటల గారడీకి పరిమితం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి ఇతరులపై బురదజల్లే సంస్కృతిని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా మార్చుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం మానేసి నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తే ప్రజలు హర్షిస్తారు. కానీ కేవలం ఈర్ష్య, అసూయలతో మాట్లాడే నాయకులకు భవిష్యత్తులో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యానాలు ఆమె రాజకీయ పరిపక్వత లోపాన్ని ఎత్తిచూపుతున్నాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమాత్రం ఇబ్బంది పెట్టలేవని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# దేశంలోనే స్కూళ్ల ఫీజుల్లో హై'డర్' బాద్





**హైద్రాబాద్,** : హైదరాబాద్‌లో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత మోగుతోంది. ఎలాంటి నిబంధనలు లేకుండా పాఠశాలలు 40 శాతం నుంచి 100 శాతం వరకు ఫీజులను పెంచుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. ఫీజుల పెంపుపై దేశవ్యాప్తంగా అత్యధిక ఫిర్యాదులు హైదరాబాద్ నుంచే వస్తున్నట్లు తెలిపింది. గృహ రుణ ఈఎంఐలతో సమానంగా మారుతున్న స్కూల్ ఫీజుల వల్ల విద్య మధ్యతరగతికి భారంగా మారుతోందని, ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు పెంచితేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.ఒకప్పుడు విద్య అంటే జ్ఞాన దానం.. నేడు విద్య అంటే లాభసాటి వ్యాపారం. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు చదువును ఒక సేవగా కాకుండా.. లాభాలు తెచ్చిపెట్టే వ్యాపారంగా మార్చేశాయి. ఫీజుల మోత, డొనేషన్ల బాదుడు, పుస్తకాలు-యూనిఫాంల పేరుతో తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతూ అడ్డగోలుగా దోచుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజులు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో.. ఫీజులకి సంబంధించిన ఫిర్యాదులలో హైదరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి నగరాలలో ఒకటిగా నిలిచింది. ఇతర మెట్రో నగరాలలో ఫీజుల పెరుగుదల సాధారణంగా 10 నుంచి 30 శాతం వరకు ఉండగా.. హైదరాబాద్‌లో మాత్రం ఎలాంటి నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని ప్రైవేటు స్కూళ్లు ఏకంగా 40 నుంచి 50 శాతం మేర, కొన్ని సందర్భాల్లో 100 శాతం వరకు ఫీజులను పెంచుతున్నాయని ఇండియన్ వెబ్ ఆఫ్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు అనుభా సహాయ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని మెజారిటీ తల్లిదండ్రుల నుంచే తమకు అత్యధిక ఫిర్యాదులు అందుతున్నాయని, బెంగళూరు రెండో స్థానంలో ఉందని ఆమె తెలిపారు.చాలా కుటుంబాలకు పాఠశాల విద్య ఖర్చులు హోమ్ లోన్ ఈఎంఐలను తలపించేలా భారంగా మారుతున్నాయన్నారు. ఇటీవల కెనడా నుంచి నగరానికి తిరిగి వచ్చిన ఓ మహిళ మాట్లాడుతూ.. తన ఏడేళ్ల కూతురి స్కూల్ ఫీజు గురించి ఆశ్చర్యకర విషయాలు వెల్లడించారు. ట్రాన్స్‌పోర్టుతో కలుపుకొని ఏడాదికి రూ. 3 లక్షలకు పైగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. తమ ఇంటి లోన్ ఈఎంఐ రూ. 40 వేలు ఉంటే, కూతురి స్కూల్ నెలకు ఫీజు రూ. 22 వేల వరకు ఉందని, 10 ఏళ్ల క్రితంతో పోలిస్తే ఫీజులు ఇంతరా పెరిగిపోవటం తనను ఆశ్చర్యపరిచిందని ఆమె వెల్లడించారు. ఫీజులు విపరీతంగా ఉండటం వల్లే తాము కేంబ్రిడ్జ్ సిలబస్ బదులుగా సీబీఎస్ఈని ఎంచుకోవాల్సి వచ్చిందని చెప్పారు.తమ పిల్లల ఫీజులను ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఒక్కసారిగా భారీగా పెంచేసిందని పేట్‌బషీరాబాద్‌కు చెందిన మరో మహిళ వాపోయారు. గతేడాది ప్రైమరీ చదువుతున్న ఇద్దరు పిల్లలకు వరుసగా రూ. 23 వేలు, రూ. 22 వేలు చెల్లిస్తే.. ఈ ఏడాది ఆ ఫీజులు రూ. 40 వేలు, రూ. 58 వేలకు పెంచినట్లు తెలిపారు. రసీదుల ఆధారంగా ఒకరి ఫీజు సుమారు 74 శాతం పెరిగితే.. మరో అబ్బాయికి ఏకంగా 164 శాతం పెరిగిందని దీనివల్ల తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఈ రకమైన ధోరణి కారణంగా విద్య అప్పర్ మిడిల్ క్లాస్ మినహా ఇతరులకు అందని ద్రాక్షలా మారుతోందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, విద్యావేత్త ఆకునూరి మురళి ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది కుటుంబాలు తమ నెలవారీ ఆదాయంలో 50 శాతాన్ని స్కూల్ ఫీజులకే ఖర్చు చేస్తున్నాయని, మంచి ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే ఉద్దేశంతో గిగ్ కార్మికులు కూడా రెట్టింపు కష్టపడి సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వాలు విద్యకు తక్కువ బడ్జెట్‌ను కేటాయిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తే ప్రజలు ప్రైవేట్ స్కూళ్ల వైపు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ విద్యా కమిషన్ సూచనలు అమలవకపోవటం దురదృష్టకరమని అన్నారు.పాఠశాలలను ప్రశ్నిస్తే తమ పిల్లలను టార్గెట్ చేస్తారనే భయంతో చాలా మంది తల్లిదండ్రులు మౌనంగా ఉంటున్నారని అనుభా సహాయ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు పరిమితంగా ఉండటం, అందరికీ కేంద్రీయ విద్యాలయాల్లో సీట్లు రాకపోవడం వల్ల ప్రత్యామ్నాయాలు కరువయ్యాయని పేర్కొన్నారు. అలాగే.. హైదరాబాద్‌లోని అనేక అంతర్జాతీయ పాఠశాలలు ఫీజుల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచకుండా పారదర్శకతను విస్మరిస్తున్నాయని హైదరాబాద్ ప్రైవేట్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధి బీవీకే కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే సామాన్యుల పిల్లలు చదువుకు దూరం కావాల్సిందేనని హెచ్చరించారు.

# డివిజనల్ బెంచ్ కు సర్కార్..

హైదరాబాద్, : హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రంగనాథ్ స్పందించారు. తాము రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగానే పనిచేస్తున్నామని, చెరువులు, ప్రభుత్వ ఆస్తులను కాపాడటమే హైడ్రా ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటివరకు సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించి, వేల ఎకరాల భూములను వెనక్కి తీసుకుని ప్రభుత్వానికి అప్పగించిందని, ఇటీవల లోతుకుంటలో భూకబ్జా యత్నాన్ని కూడా అడ్డుకుందని తెలిపారు. ఆక్రమణల తొలగింపుతో పాటు ఇప్పటికే 6 చెరువులను పూర్తిస్థాయిలో పునరుద్ధరించామని, మరో 20 చెరువుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ల్యాండ్ మాఫియా కోర్టులను తప్పుదోవ పట్టిస్తోందని, తనపై ఉన్న కోర్టు ధిక్కార కేసులన్నీ భూకబ్జాదారులు వేసినవేనని ఆరోపిస్తూ, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని.. ఆ కేసులన్నింటినీ చట్టపరంగానే ఎదుర్కొంటానని ఆయన అన్నారు. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పుడు ప్రభుత్వం ఏం చేయబోతోందనే అంశంపైనే అందరి దృష్టి నెలకొంది. హైడ్రా కమిషనర్‌గా దాదాపు రెండేళ్ల నుంచి కొనసాగుతూ వచ్చిన రంగనాథ్ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందనే విషయంలో సస్పెన్స్‌గా మారింది. అయితే హైకోర్టు ఆదేశాలపై ఆచితూచి స్పందించాలని ప్రభుత్వం నభావిస్తోంది. రంగనాథ్ విషయంలో వేచి చూసే ధోరణిలో ముందుకు సాగాలని యోచిస్తోంది.

# ఇక ఫ్యామిలీ రిజిస్టర్ విధానం




**వరంగల్** : తెలంగాణ ప్రభుత్వం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ రిజిస్టర్ విధానాన్ని అమలు చేయనుంది. రేషన్ కార్డు డేటా ఆధారంగా ప్రతి కుటుంబానికి ఒకే అధికారిక కుటుంబ రికార్డు రూపొందించనున్నారు. మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా.. 2 రోజుల్లో దినాల్లో సర్టిఫికెట్ జారీ చేసేలా సర్కార్ చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల కోసం ఒకే కుటుంబ రికార్డును వినియోగించేలా ఈ కొత్త విధానం ఉపయోగపడనుంది.తెలంగాణలో ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు కుటుంబ వివరాల ధ్రువీకరణను ఒకే వేదికపైకి తీసుకురావడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో 'ఫ్యామిలీ రిజిస్టర్' విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే ప్రతి కుటుంబానికి ఒకే ప్రామాణిక కుటుంబ రికార్డు అందుబాటులోకి రానుంది. రేషన్ కార్డు డేటాను ప్రాతిపదికగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సభ్యుల వివరాలను ఒకే రిజిస్టర్‌లో నమోదు చేయనుంది.ఆ తర్వాత మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా ప్రజలు ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. దరఖాస్తు చేసిన తర్వాత కేవలం రెండు పని దినాల్లోనే సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని తీసుకురావాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ కొత్త విధానం ద్వారా ప్రభుత్వ పథకాలు, ధ్రువీకరణ పత్రాలు, ఇతర పౌర సేవల కోసం పదే పదే కుటుంబ వివరాలు సమర్పించాల్సిన అవసరం తగ్గనుంది.ఒకే కుటుంబ రికార్డుతో వివిధ ప్రభుత్వ సేవలను పొందే అవకాశం కల్పించడం ద్వారా ప్రజలకు సమయం, శ్రమ ఆదా చేయడంతో పాటు సేవల్లో పారదర్శకత పెంచడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ప్రస్తుతం వేర్వేరు ప్రభుత్వ సేవల కోసం వేర్వేరు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి వస్తుండగా.. ఫ్యామిలీ రిజిస్టర్ అమల్లోకి వచ్చిన తర్వాత ఒకే అధికారిక కుటుంబ రికార్డు ఆధారంగా అనేక సేవలు పొందే వీలు కలగనుంది. త్వరలోనే ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఈ కొత్త విధానం అమలై ఫ్యామిలీ రిజిస్టర్ అందుబాటులోకి వస్తే ప్రభుత్వ పథకాలు, సర్టిఫికెట్లు, ఇతర సేవల కోసం పదే పదే కుటుంబ వివరాలు సమర్పించాల్సిన అవసరం ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఫ్యామిలీ రిజిస్టర్‌లో కుటుంబ పెద్ద పేరుతోపాటు.. అందరు కుటుంబ సభ్యుల వివరాలు, కుటుంబ పెద్దతో వారి సంబంధం, వయసు, పుట్టిన తేదీ, కుటుంబం పూర్తి నివాస చిరునామా కూడా ఉండనున్నాయి.ఇది ఆస్తిపై ఎలాంటి చట్టపరమైన హక్కును, యాజమాన్యాన్ని కల్పించదని.. చట్టబద్ధమైన వారసత్వానికి రుజువుగా కూడా పరిగణించలేమని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా ఈ ఫ్యామిలీ రిజిస్టర్ ఎవరినీ సంక్షేమ పథకాలకు అర్హులుగా చేయదని స్పష్టం చేస్తున్నారు. స్థానిక తహసీల్దార్ డిజిటల్ సంతకం చేసిన ఫార్మాట్‌లో ఈ ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికేట్‌ను ప్రభుత్వం జారీ చేయనుంది.

# వాయిదాలతో పోటీ పరీక్షల పార్లమెంట్
# తెర మీదకు అక్రమ మార్గాల సవరణ బిల్లు



న్యూఢిల్లీ, : పేపర్ లీక్‌లపై కేంద్రం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పోటీ పరీక్షల (అక్రమ మార్గాల నిరోధక) సవరణ బిల్లు, 2026ను కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లును అయితే, బిల్లును ప్రవేశపెట్టిన కొద్దిసేపటికే ప్రతిపక్ష ఎంపీల నినాదాలు, గందరగోళం మధ్య లోక్ సభ మళ్లీ వాయిదా వేశారు. దాంతో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ ఇంకా జరగలేదు.ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ బిల్లును విపక్షాల నినాదాల నడుమ కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ చట్టాన్ని సవరించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని తెలిసిందే. ఇప్పటికే నీట్ పేపర్ లీక్ కు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్రం ఆదేశించింది. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసు చర్యకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నినాదాలు చేయడంతో పార్లమెంట్‌లో నేడు సైతం మరోసారి గందరగోళం నెలకొనడంతో అంతకుముందు లోక్‌సభ, రాజ్యసభలు రెండూ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. విద్యార్థులపై బలప్రయోగం చేశారు, విచక్షణ లేకుండా పోలీసులు ప్రవర్తించారన్న ఆరోపణలపై జవాబుదారీతనం వహించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు నినాదాలు చేయడంతో, ప్రారంభమైన కొద్దిసేపటికే సభ వాయిదా పడిందిధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం మేరకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. సభలో విపక్షాల ఆందోళనల మధ్య యాంటీ పేపర్ లీక్ బిల్లు ప్రవేశపెట్టగా దీనిపై సభ్యుల సూచనలు స్వీకరించి చర్చ నిర్వహిస్తామని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. అయితే, ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని చర్చను ఇతర అంశాలతో మళ్లించవద్దని ఆయన సూచించారు.కానీ, ప్రతిపక్షాలు మాత్రం ఈ సవరణ బిల్లును తీవ్రంగా విమర్శించాయి. ఈ బిల్లు అనేది శాశ్వత పరిష్కారం కాదని ఆరోపించాయి. విద్యార్థుల నిరసనల నేపథ్యంలో జరిగిన లాఠీచార్జిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. పేపర్ లీక్ ఘటనలతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయం కూడా చర్చకు వచ్చింది.ఈ కొత్త పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు 2026 ప్రకారం.. ఇక పేపర్ లీక్ కేసులపై దర్యాప్తు రెండు నెలల్లోగా పూర్తి చేయాలి. పరీక్షలలో పేపర్ లీక్‌లు లేదా అక్రమ పద్ధతులకు పాల్పడిన వ్యక్తులకు కనీసం ఐదేళ్ల నుంచి గరిష్టంగా పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమానా విధించాలని ఈ బిల్లులో పేర్కొన్నారు. సంఘటిత నేరాలకు కనీసం ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 10 కోట్ల వరకు జరిమానా పడుతుంది.ప్రస్తుతం చట్టాల ప్రకారం.. వ్యక్తిగతంగా పేపర్ లీక్‌కు పాల్పడితే 3 ఏళ్ల నుంచి 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5 ఏళ్ల నుంచి 10 ఏళ్ల జైలు, రూ. కోటి వరకు జరిమానా విధిస్తారు.బిల్లులోని కొత్త సవరణలకు ఆమోదం లభిస్తే.. తీవ్రమైన కేసుల్లో గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే ఛాన్స్ ఉంటుంది. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంచడంతో పాటు పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలనే లక్ష్యంతోనే కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది.

ధర్మేంద్రకు ఘన స్వాగతం

నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన బీజేపీ ఎంపీ ధర్మేంద్ర ప్రధాన్, ఇవాళ తొలిసారి పార్లమెంట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఎన్డీయే మిత్రపక్షాల నుంచి అనూహ్య రీతిలో ఘన స్వాగతం లభించింది. మరోవైపు విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం జరిగిందంటూ విపక్షాలు పార్లమెంట్ ప్రాంగణంలోనే నిరసనకు దిగాయి. దీంతో పార్లమెంట్‌లో భిన్నమైన వాతావరణం కనిపించింది. ఉదయం ప్రధాన్ పార్లమెంట్ ప్రాంగణంలోకి రాగానే.. మకార్ ద్వార్ వద్ద గుమిగూడిన బీజేపీ, ఎన్డీయే ఎంపీలు 'ధర్మేంద్ర ప్రధాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ఆయనను గౌరవసూచకంగా లోపలికి తీసుకెళ్లి, సంప్రదాయ టోపీని బహూకరించారు. ఈ క్లిష్ట సమయంలో తమ నేతకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నామని అధికార కూటమి ఈ చర్య ద్వారా స్పష్టమైన సంకేతాలు పంపింది.ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. నీట్ ఆందోళనల సందర్భంగా జులై 20న విద్యార్థులు చేపట్టిన 'సంసద్ చలో' యాత్రపై పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించారని ఆరోపిస్తూ, 'శిక్షా చోరీ' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఈ నిరసనలో పాల్గొన్నారు. విద్యార్థులపై పెట్టిన క్రిమినల్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. విద్యార్థులపై పోలీసుల చర్యల విషయంలో హోంమంత్రి స్పందించే వరకు సభా కార్యకలాపాల్లో పాల్గొనకూడదని విపక్షాలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలోని లోపాలపై దేశవ్యాప్తంగా విద్యార్థుల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ గందరగోళాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని దేశ వ్యతిరేక శక్తులు లబ్ధి పొందకుండా నిరోధించడానికే తాను తప్పుకుంటున్నట్లు ప్రధాన్ తన రాజీనామా సందర్భంగా పేర్కొన్నారు.

# అనర్హులకు డబుల్ బెడ్ రూములు ఇస్తున్నారు
# కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



హైదరాబాద్ : డబుల్ బెడ్ రూంలు నిరుపేదలకు ఇవ్వకుండా మంత్రుల కలెక్టర్ల అనుచరులను ఇవ్వడంపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. దేశంలో ప్రజలను నిత్యం మోసం చేసే పార్టీనే కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టరాజ్యానికి పాల్పడుతోంది. ఖైతలాపూర్ లో కేసీఆర్ ప్రభుత్వంలో 145 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించారు.నాలా పక్కన జీవిస్తున్న అమృత్ నగర్ తండా వాసులకు ఇవ్వాలని డిమాండ్ చేశాం. నిరుపేదలై విలేకరులకు ఇండ్లు ఇవ్వాలని కలెక్టర్ కి వినతిపత్రం అందించాం. హౌసింగ్ బోర్డు వీసీ తరుపున ఒకరికి డబుల్ బెడ్ ఇచ్చారు. హైదరాబాద్ రంగారెడ్డి కలెక్టర్ తరుపున మరొకరికి డబుల్ బెడ్ రూం. ఖమ్మం లో నివసిస్తున్న మహిళకు కూకట్ పల్లి లో డబుల్ బెడ్ రూం ఇచ్చారని అన్నారు.ఎండోన్మెంట్ కమిషనర్ తరుపున మరొకరికి డబుల్ బెడ్ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ రెవిన్యూ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ప్రత్యూషకి డబుల్ బెడ్ రూం. పొన్నం ప్రభాకర్ పైరవీతో నరేష్ కుమార్ అనే వ్యక్తికి డబుల్ బెడ్ రూం ఇచ్చారు. మాజీ పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ అల్లుడు శైలజ పేరుమీద మరొకరికి డబుల్ బెడ్ రూం, మంత్రులు కలెక్టర్లు లెటర్లు రాయడం డబుల్ బెడ్ రూములు కేటాయించడం ఇదేనా ప్రజా పాలన. కూకట్ పల్లి నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వం ఇండ్లు కట్టింది.కనీస నిబంధనలు పాటించడం లేదు. ఎవరికి పడితే వారికి ఇష్టం వచ్చినట్లు అలాట్మెంట్ ఇస్తున్నారు..డబుల్ బెడ్ రూం ఇండ్లకోసం ఎలాంటి అప్లికేషన్ పెట్టుకొని వ్యక్తులకు కాంగ్రెస్ మంత్రులు ఇండ్లు ఇస్తున్నారు. అక్రమంగా లోపాయికారి తనంతో డబ్బులు గుంజుతూ పైరవీ లేఖలతో అమ్ముకుంటున్నారు.హైదరాబాద్ నగర ప్రజలకు లక్ష డబుల్ బెడ్ రూం ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారు.అప్లికేషన్ పేరుమీద 10 వేల రూపాయలు కట్టించుకొని ప్రజలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. అరులక్షల రూపాయలు కట్టితే ఇండ్లు కేటాయేస్తం అంటున్నారు. నిరుపేదలు అరులక్షల రూపాయలు కట్టుకొనే స్థోమత ఉంటుందా అని ప్రశ్నించారు.కెసిఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూంలు కట్టించి ఒక్క రూపాయ తీసుకోకుంటా నిరుపేదలను ఇండ్లు అందించాం. మేడ్చల్ కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిపక్షపాతంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు ఒక్కరు కూడా డబుల్ బెడ్ రూం ఇండ్ల అవినీతిపై మాట్లాడారు. కాంగ్రెస్ మంత్రులు ఇష్టం వచ్చిన వాళ్లకు ఇండ్లను ఇస్తే హైకోర్టుని ఆశ్రయిస్తామని అయన అన్నారు.

# తెరపైకి మరో రెండు ఉద్యమాలు..



**న్యూఢిల్లీ,** : సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేసిన కాక్రోచ్ వ్యాఖ్యల నుంచి పుట్టుకొచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మొన్నటి వరకు సోషల్ మీడియా వేదికగా ఉద్యమించిన సీజేపీ నీటి ప్రశ్నపత్రం లీకేజీ, విద్యా వ్యవస్థలో లోపల పై ప్రత్యక్ష ఆందోళన చేపట్టింది. ఏకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లక్ష్యంగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిరసనకు దిగింది. 20 రోజుల పైగా సాగిన ఉద్యమంతో విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇదే స్ఫూర్తితో ఇప్పుడు మరో ఉద్యమం మొదలయ్యే అవకాశం కనిపిస్తుంది. ఇన్ స్టాగ్రామ్ లో అకస్మాత్తుగా పెరిగిన ఖీవబవతీలజీబితినీని ఊజీబిజీనీ ంనిటనీశ్రీజీని (ఖీఊం) యువత దృష్టిని ఆకర్షిస్తోంది. కుల ఆధారిత రిజర్వేషన్‌లో మార్పులు, మెరిట్, ఆర్థిక అవసరాల ఆధారంగా అవకాశాలు కావాలని కోరుతూ ఇది వేగంగా వ్యాపిస్తోంది. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, పౌరుల నేతృత్వంలోని ఉద్యమంగా తమను తాము రూపు దిద్దుకుంటోంది.ఇటీవలి విద్యార్థి నిరసనల (పరీక్షల లీక్‌లు వంటి సమస్యలపై) తర్వాత ఈ ఇన్ స్టాగ్రామ్ పేజీ ఫాలోయింగ్ అకస్మాత్తుగా పెరిగింది. కొన్ని గంటలు/రోజుల్లోనే లక్షల మంది ఫాలోవర్లను చేరుకోవడం వైరల్ అయింది. యూజర్ ప్రకారం 34 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇది ప్రధానంగా జెన్ జెడ్, సాధారణ కేటగిరీ విద్యార్థుల మధ్య చర్చను రేకెత్తించింది. "సమానత్వం, మెరిట్, న్యాయం'' వంటి నినాదాలతో ఇది ఆన్‌లైన్‌లో వేగంగా వ్యాపిస్తోంది.ప్రస్తుత కుల ఆధారిత కోటాలను (విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో) సమీక్షించాలని లేదా తొలగించాలని కోరుతూ, మెరిట్, నైపుణ్యం, ఆర్థిక అవసరాల ఆధారంగా అవకాశాలు కావాలని వాదిస్తోంది. కులం బదులు నిజమైన పేదరికం ఆధారంగా సహాయం, అధికారిక ఫారమ్‌లలో కుల ప్రకటనలు తగ్గించడం వంటి అంశాలు ముందుకు వస్తున్నాయి. ఒక తరం/కుటుంబానికి పరిమితం చేయడం లేదా క్రీమీ లేయర్‌ను మరింత కఠినంగా అమలు చేయడం వంటి సంస్కరణలు కూడా చర్చలో ఉన్నాయి.విద్యా అవకాశాల్లో అసమాన కట్-ఆఫ్‌లు, క్రీమీ లేయర్ సమస్యలు, కులం ఇంకా అధికారికంగా కొనసాగడం వంటి అంశాలపై యువతలో నిరాశ కనిపిస్తోంది. సోషల్ మీడియా ద్వారా త్వరగా వ్యాపించే సామర్థ్యం, రాజకీయ పార్టీల నుంచి దూరంగా ఉండాలనే ప్రకటన దీనికి ప్రాచుర్యం తెచ్చాయి. అయితే ఇలాంటి ఆన్‌లైన్ ఉద్యమాలు తరచూ భావోద్వేగంతో పెరుగుతాయి. నిజమైన సామాజిక మార్పుకు ఆఫ్‌లైన్ చర్చలు, విస్తృత సంప్రదింపులు అవసరం.

రిజర్వేషన్ కుల స్పృహను కొనసాగిస్తుందని, మెరిట్‌ను బలహీనపరుస్తుందని, ఆర్థికంగా బాగా ఉన్నవారికి కూడా ప్రయోజనం చేకూరుస్తుందని అంటారు. ఆర్థిక ఆధారిత వ్యవస్థ మరింత సమానమని వాదిస్తున్నారు 1950ల నాటి వ్యవస్థను సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో చారిత్రక అన్యాయాలు, నేటికీ కొనసాగుతున్న వివక్ష, ప్రాతినిధ్య అవసరం వంటి కారణాలతో రిజర్వేషన్ అవసరమన్న వాదన ఉంది. రిజరేషన్లు అకస్మాత్తుగా తొలగిస్తే అసమానతలు పెరగవచ్చని పేర్కొన్నారు. కులం ఆధారిత సమస్యలు పూర్తిగా అంతం కాలేదనే వాదన ఉంది. ఇంకోవైపు రెండు వైపులా చెల్లుబాటు అయ్యే అంశాలు ఉన్నాయి. రిజర్వేషన్ లక్ష్యం సామాజిక న్యాయం, కానీ అమలులో సమస్యలు, కాలక్రమేణా మార్పుల అవసరం. ఇలాంటి ఉద్యమాలు రాజకీయాల్లోకి లాగబడే ప్రమాదం ఉంది. రాజ్యాంగ సవరణలు, న్యాయస్థానాల పరిశీలన, విస్తృత సామాజిక సమ్మతి లేకుండా పెద్ద మార్పులు కష్టం. ఆర్థిక ప్రమాణాలను బలోపేతం చేయడం, విద్యా నాణ్యతను పెంచడం, క్రీమీ లేయర్‌ను సమర్థవంతంగా అమలు చేయడం వంటి మధ్యమార్గాలు ఎక్కువ చర్చనీయాంశాలు కావచ్చు.ఆర్ హెచ్ ఏ సోషల్ మీడియా ద్వారా యువతలోని నిరాశను ప్రతిబింబిస్తోంది. ఇది రిజర్వేషన్ విధానం గురించి తాజా చర్చను రేకెత్తించింది. అయితే నిజమైన పరిష్కారం ఒక పక్షం వాదనలపై కాకుండా, డేటా, సామాజిక వాస్తవాలు, రాజ్యాంగ సూత్రాల ఆధారంగా సమతుల్యమైన సంస్కరణల్లో ఉంటుంది.

# జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవి



**హైదరాబాద్,** : తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి సంస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా సంస్థను నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా కొనసాగనున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలి బాధ్యతలను మారిపల్లి మాధవికి అప్పగించారు. సంస్థ ప్రయాణంలో ఇది కొత్త అధ్యాయమని చెబుతున్న నాయకత్వం, తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణ లక్ష్యాలతో ముందుకు సాగుతామనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.మారిపల్లి మాధవిని నియమిస్తూ కవిత అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కొత్త నాయకత్వంలో జాగృతి మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే జాగృతి ప్రధాన లక్ష్యమని కవిత పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉద్ధృతంగా సాగుతున్న సమయంలో తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో 2006లో ఈ సంస్థను స్థాపించినట్లు గుర్తు చేశారు. ఉద్యమానికి సాంస్కృతిక బలం చేకూర్చడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ ప్రత్యేకతను దేశవ్యాప్తంగా చాటిచెప్పేందుకు సంస్థ నిరంతరం కృషి చేసిందని చెప్పారు. అదే స్ఫూర్తితో ముందుకూ ప్రయాణం కొనసాగుతుందని వెల్లడించారు.తెలంగాణ పల్లెలకే పరిమితమైన బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయడంలో జాగృతి విశేష కృషి చేసిందని కవిత పేర్కొన్నారు. బతుకమ్మ ఉత్సవాల ద్వారా మహిళలను పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేసిన ఘనత ఈ సంస్థకే దక్కుతుందన్నారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు నిరంతరం పనిచేసిందని వివరించారు.

# కేంద్ర మంత్రిగా దగ్గుబాటి పేరు...



**న్యూఢిల్లీ,** : కేంద్ర విద్యా శాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. విద్యావ్యవస్థలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేశారు. ఇందులో యాదృచ్ఛికం ఏంటంటే.. స్వతహాగా విద్యార్థి నాయకుడిగా ఉండేవారు ధర్మేంద్ర ప్రధాన్. ఇప్పుడు అదే విద్యార్థి లోకం ఆందోళనల ఫలితంగా పదవికి దూరమయ్యారు. ఈ విషయాన్ని పక్కన పెడితే ఇప్పుడు తదుపరి కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎవరు అనే చర్చ బలంగా నడుస్తోంది. అయితే ఈసారి సమర్థులకు అవకాశం ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారు. క్యాబినెట్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తున్నారు. అందులో భాగంగా ఏపీ నుంచి ఈసారి అవకాశం ఉంటుంది అనేది ప్రధానంగా జరుగుతున్న చర్చ. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో ఆమె క్యాబినెట్లో పనిచేసిన అనుభవం ఉండడంతో ఆమె వైపు మోది మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం ఇరకాటంలో పడింది. డ్యామేజ్ కంట్రోల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం స్పందించారు. పేపర్ లీకేజీ ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేయడంతో పాటు పారదర్శకంగా ఇకనుంచి వ్యవహరిస్తామని కూడా చెప్పుకొచ్చారు. మరోవైపు జనతా కాక్రోచ్ ఉద్యమంతో దేశ అంతర్గత భద్రతకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఉద్యమం పక్కదారి పట్టి ఛాన్స్ అధికంగా ఉంది. ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించింది కేంద్ర ప్రభుత్వం. అందుకే విద్యా శాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించింది. అయితే తదుపరిగా ఈ బాధ్యతలు ఎవరు తీసుకుంటారు అనే ప్రశ్న వినిపించింది. అయితే ఆ అవకాశం ఏపీకి చెందిన మహిళ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి దక్కుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.మూడోసారి ఎంపీ అయ్యారు దగ్గుబాటి పురందేశ్వరి. తెలుగుదేశం పార్టీ నాయకత్వంతో విభేదించి.. భర్త వెంకటేశ్వరరావు తో కలిసి పురందేశ్వరి 2004 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2009లో రెండోసారి పోటీ చేసి గెలిచారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్రమంత్రి పదవి చేపట్టారు. సమర్థవంతమైన నేతగా జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. 2014 ఎన్నికల కు ముందు అనూహ్యంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. పొత్తులో భాగంగా ఆమె రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో రాజమండ్రి ఎంపీ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. మంత్రివర్గంలో చోటు దక్కించుకోవాలని భావించారు. కానీ వివిధ సమీకరణలో దక్కలేదు. ఇప్పుడు పునర్వ్యవస్థీకరణలో ఆమెకు చాన్స్ దక్కుతుందని ప్రచారం జరిగింది. ఇంతవరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు మోడీ. ఇప్పుడు అనూహ్యంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పురందేశ్వరికి ఆ శాఖ ఇస్తారని తెలుస్తోంది. అయితే పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇస్తారా? లేకుంటే ఇప్పుడే ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

# లీగల్ నోటీసులతో సరి...



**హైదరాబాద్,** : తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య సాగుతున్న ప్రత్యక్ష పోరు సరికొత్త మలుపులు తిరుగుతోంది. ఇంటర్మీడియట్ మార్కుల వివాదంతో ముడిపడిన గ్లోబ్ఎరీనా సంస్థ కేటీఆర్‌దేనని, అది ఆయన బినామీ కంపెనీ అని సీఎం రేవంత్ రెడ్డి చేసిన సంచలన ఆరోపణలపై కేటీఆర్ మరోసారి లీగల్ నోటీసు అస్త్రాన్ని ప్రయోగించారు. 48 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అయితే, రేవంత్ రెడ్డి విసురుతున్న తీవ్రమైన రాజకీయ ఆరోపణలను కేటీఆర్ మైదానంలో రాజకీయంగా తిప్పికొట్టకుండా, పదే పదే న్యాయస్థానాలు ,లీగల్ నోటీసుల వెనుక దాక్కుంటున్నారనే చర్చ తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్రంగా సాగుతోంది.గతాన్ని పరిశీలిస్తే కేటీఆర్ ఈ తరహా లీగల్ రూట్‌ను ఎంచుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి వైట్ ఛాలెంజ్ విసిరినప్పుడు , డ్రగ్స్ వ్యవహారంలో కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్నప్పుడు కూడా ఆయన రాజకీయ సభల్లో రేవంత్‌ను గట్టిగా దెబ్బతీయడం కంటే కోర్టుల్లో కేసులు వేయడానికే ప్రాధాన్యత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వివాదం, బావమరిది ఫామ్‌హౌస్ రచ్చ, ఫార్ములా-ఈ రేస్ లీగల్ ప్రాసెస్, ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల సమయంలోనూ పదుల సంఖ్యలో నాయకులకు లీగల్ నోటీసులు పంపారు. ఒక నాయకుడిగా తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ఇది చట్టపరంగా సరైన మార్గమే అయినప్పటికీ, ప్రజాక్షేత్రంలో మాత్రం ఇది ఒక రకమైన రక్షణత్మక శైలి గా కనిపిస్తోంది.రాజకీయాల్లో ఆరోపణలు వచ్చినప్పుడు ప్రజా క్షేత్రంలోనే వాటిని ఖండించాలి. రేవంత్ రెడ్డి ప్రజాదరణ పొందిన మాస్ లీడర్ శైలిలో ఘాటైన భాషతో, మీడియా వేదికలపై బహిరంగ దాడి చేస్తుంటే, కేటీఆర్ కూడా తన పద్ధతిలో కౌంటర్ ఇస్తున్నపటికీ అదనంగా కార్పొరేట్ పద్ధతిలో లీగల్ నోటీసుల కాగితాలను ముందుకు తెస్తున్నారు. రేవంత్ చేసే ప్రతి ఆరోపణకు మైక్ ముందుకు వచ్చి గంటల తరబడి ఆధారాలతో కౌంటర్ ఇవ్వకుండా, కేవలం లీగల్ టీమ్‌తో నోటీసులు పంపడం వల్ల.. కేటీఆర్ దగ్గర రాజకీయంగా రేవంత్‌ను ఢీకొట్టే కంటెంట్ లేదా పవర్ లేదా అనే సందేహం సామాన్య ప్రజల్లోకి వెళ్తోంది. ప్రజాస్వామ్యంలో కోర్టు నోటీసుల కంటే ప్రజా కోర్టులోనే నిజానిజాలు తేలాలనేది మెజారిటీ ఓటర్ల భావన. ఈ లీగల్ నోటీసుల స్ట్రాటజీ వల్ల రేవంత్ రెడ్డికి రాజకీయంగా మరింత మేలు జరుగుతోందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. కేటీఆర్ నోటీస్ ఇవ్వగానే.. నేను దేనికైనా సిద్ధం, విచారణ జరిపిస్తాం అని రేవంత్ రెడ్డి ఆ ఆరోపణలను మరింత గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఫలితంగా, గ్లోబ్ఎరీనా లేదా ఇతర ఆరోపణలు మీడియాలో రోజుల తరబడి నానుతూ, కేటీఆర్‌కు ప్రతికూల ప్రచారంగా మారుతున్నాయి. ఒక రకంగా కేటీఆర్ పంపే నోటీసులే రేవంత్ రెడ్డి ఆరోపణలకు మరింత పబ్లిసిటీ తెచ్చిపెడుతున్నాయనే సత్యాన్ని బీఆర్ఎస్ వ్యూహకర్తలు గుర్తించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.మాజీ మంత్రిగా, ఒక సమర్థవంతమైన పాలకుడిగా ఐటీ రంగాన్ని నడిపిన కేటీఆర్.. చట్టపరమైన ప్రక్రియల ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలనుకోవడం సాంకేతికంగా సరికావచ్చు. కానీ, తెలంగాణ వంటి హై-ఓల్టేజ్ రాజకీయాలు నడిచే రాష్ట్రంలో కార్పొరేట్ తరహా లీగల్ బెదిరింపులు పాలిటిక్స్‌లో పనిచేయవు. శత్రువు విసిరిన బాణాన్ని చట్టంతో కాకుండా, అంతకంటే పవర్ ఫుల్ పొలిటికల్ అస్త్రంతో తిప్పికొట్టినప్పుడే కేడర్‌లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న ప్రతి అంశంపై సభలు, సమావేశాలు పెట్టి ఆధారాలతో ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టకపోతే.. ఆయనకు రాజకీయంగా రేవంత్‌ను ఎదుర్కొనే సత్తా తగ్గుతోందనే ప్రచారం నిజమేనని ప్రజలు నమ్మే ప్రమాదం ఉందని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# వారం రోజులపాటు టెలిగ్రామ్ యాప్‌పై నిషేధం




**న్యూఢిల్లీ :** ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌ను వారం రోజులపాటు కేంద్రప్రభుత్వం నిషేధించింది. దేశంలో నుంచి ఈ నెల 22 వరకూ నిషేధం అమలు చేయనున్నట్లు ప్రకటించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) విజ్ఞప్తితో ఈ కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ (యుజి) 2026 పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరీక్షను ఈ నెల 22న మరోసారి నిర్వహించనున్నారు. ఈ పునఃపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను మోసం చేయడానికి టెలిగ్రామ్ ప్లాట్‌ఫామ్‌ను మోసపూరిత ముఠాలు ఉపయోగించుకుంటున్నాయని ఎన్‌టిఎ కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. అనేక టెలిగ్రామ్ గ్రూపుల్లో నకిలీ పరీక్ష పత్రాల గురించి ప్రచారం చేస్తూ, వాటి కోసం డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులను మోసం చేస్తున్నాయని ఎన్‌టిఎ తెలిపింది. ఈ యాప్‌ను నిషేధిస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇంతటి భారీ స్థాయిలో పనిచేస్తున్న ఒక మెసేజింగ్ యాప్‌ను ఒక పరిమిత కాలానికైనా సరే, భారత్‌లో నిషేధించడం ఇదే మొదటిసారి. ఈ నెల 30 వరకు మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌ను భారత్‌లో డిసేబుల్ చేయాలని టెలిగ్రామ్‌ను కేంద్రం ఆదేశించింది.

టైమ్‌స్టాంప్‌ను అలాగే ఉంచుతూ గతంలో పోస్ట్ చేసిన మెసేజ్‌లను సవరించడంతోపాటు, పేపర్ లీక్ సాక్ష్యాలను తారుమారు చేసేందుకు నిందితులు ఈ ఫీచర్‌ను దుర్వినియోగ పరుస్తున్నట్లు కేంద్రానికి ఎన్‌టిఎ ఫిర్యాదు చేసింది. తమకు ప్రశ్నాపత్రం యాక్సెస్ ఉందని మోసపూరిత ప్రచారం చేస్తోన్న అనేక ఛానళ్లు, గ్రూప్‌లు, బాట్‌లను అధికారులు ఇంతకు ముందే తొలగించారు. తాజా నిర్ణయంతో చట్టబద్ధమైన యూజర్లకు అసౌకర్యం ఏర్పడుతుందనే విషయాన్ని ప్రస్తావిస్తూ.. దేశంలో అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్షల్లో ఒకటైన నీట్ సమగ్రతను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకున్నామని కేంద్రం పేర్కొంది.

# ఇరాన్‌లో పెట్టుబడులు పెట్టం



మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ ఆ దేశంలో పెట్టుబడులు పెట్టాల్సిన బాధ్యత తమకేమీ లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ-7 సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ఇరాన్‌లో తాము పెట్టుబడులు పెట్టబోమని స్పష్టం చేశారు. ఇరాన్ అణ్వాయుధాన్ని సముపార్జించుకోకుండా చూడడమే ఒప్పందం యొక్క ప్రధాన ఉద్దేశమని అంటూ ఒకవేళ అదే జరిగితే ఆ దేశానికి పెను విపత్తు తప్పదని హెచ్చరించారు. ఇరాన్‌తో ఒప్పందం రెండో దశకు చేరుకుంటోందని ఆయన అన్నారు. 'ఇరాన్‌తో ఒప్పందం కుదిరింది. అది విజయవంతం అవ్వాలి. అప్పుడు రెండో దశకు వెళుతుంది. అది తేలికగానే జరుగుతుందని నేను అనుకుంటున్నాను' అని జీ-7 సదస్సు సందర్భంగా విలేకరులతో అన్నారు. కాగా ఒప్పందంపై సంతకాలు జరిగే కార్యక్రమం స్విట్జర్లాండ్‌లో జరుగుతుందని, దీనికి తమ దేశం తరఫున చర్చల ప్రతినిధి మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్ హాజరవుతారని ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి మజీద్ తక్త్-రవంచి అంతకుముందు తెలిపారు. ఒప్పందంపై స్విట్జర్లాండ్‌లోనే సంతకాలు జరుగుతాయని, అయితే ఏ ప్రదేశంలో జరిగేదీ ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. సంతకాల ప్రక్రియ పూర్తయిన వెంటనే తదుపరి విడత చర్చలు మొదలవుతాయని అన్నారు. అమెరికా తరఫున చర్చలలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పాల్గొంటారని తెలిపారు. యుద్ధం ముగియడం అంటే లెబనాన్‌లో ఇజ్రాయిల్ ఆక్రమణ కూడా ముగిసినట్లేనని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ చెప్పారు.

# వైసీపీ నేతలతో డయాస్ షేరింగ్ వద్దు

విజయవాడ, : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు వ్యవహారంపై ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. గుంటూరులో జరిగిన ఓ కార్యక్రమంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుతో కలిసి వేదిక పంచుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బొండా ఉమ నుంచి తక్షణమే సంజాయిషీ తీసుకోవాలని చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన నుంచి వివరణ స్వీకరించే బాధ్యతను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల గుంటూరులో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి బొండా ఉమ, అంబటి రాంబాబు హాజరయ్యారు. ఇద్దరూ ఒకే వేదికపై ఆశీనులవడమే కాకుండా, ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. నిత్యం చంద్రబాబును, టీడీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించే అంబటితో బొండా ఉమ వేదిక పంచుకోవడంపై సొంత పార్టీ శ్రేణుల నుంచే అసంతృప్తి వ్యక్తమైంది. ఈ పరిణామంపై పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు తీవ్ర స్వరంతో స్పందించారు. వైసీపీని 'గొడ్డలి పార్టీ' అని, 'విషవృక్షం' అని అభివర్ణించిన ఆయన, ఆ పార్టీతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. "కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి,



ప్రజలను విడదీయడమే వైసీపీ ఎజెండా.
ఆ పార్టీ పన్నే ఉచ్చులో ఎవరూ పడొద్దు. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితుల్లోనూ వైసీపీ నేతలతో మన పార్టీ నాయకులు వేదిక పంచుకోకూడదు. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని గట్టిగా హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, అభివృద్ధి, సంక్షేమంపైనే దృష్టి సారించాలని చంద్రబాబు నేతలకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేశారు. గతంలోనూ కొందరు నేతలు వైసీపీ నేతలతో కనిపించడం పార్టీ కేడర్‌కు తప్పుడు సంకేతాలు పంపుతుందని అధిష్ఠానం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే బొండా ఉమ వ్యవహారంపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. తాజా నిర్ణయంతో, ఈ తరహా విషయాల్లో ఉపేక్షించేది లేదని చంద్రబాబు పార్టీ శ్రేణులకు స్పష్టమైన సందేశం పంపినట్లయింది.

# ఆదివాసీల సంస్కృతికి నిలువుటద్దం నాగోబా జాతర

తెలంగాణ సంస్కృతి అంటే రాజప్రాసాదాలు, శిల్పకళ వైభవం మాత్రమే కాదు. అడవి తల్లి ఒడిలో, కొండగుట్టల నడుమ ప్రకృతితో మమేకమైన జీవన విధానమే అసలైన తెలంగాణ తత్వం. ఆ జీవన తత్వానికి అద్దం పట్టే మహోత్సవమే నాగోబా జాతర. ఇది కేవలం ఒక ఆధ్యాత్మిక వేడుక కాదు. ప్రకృతి పూజగా, సామూహిక ఐక్యతకు ప్రతీకగా, తరతరాలుగా నిలిచిన సంప్రదాయ గౌరవంతో గిరిజన జీవన సంస్కృతిని ప్రతిబింబించే మహోత్సవంగా నాగోబా జాతర తెలంగాణ ఆత్మను ఆవిష్కరిస్తుంది. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన నాగోబా జాతర గిరిజన సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాదు.. ఆత్మగౌరవానికి ప్రతీక. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయం వద్ద జరిగే ఈ జాతరలో గోండులు, కొలాములు, నాయక్పోడ్లు, ప్రాధాన్లు సహా అనేక ఆదివాసీ తెగలు తమ సంప్రదాయాలను ఆచరిస్తారు. నాగోబా దేవతను సర్పరూప దైవంగా భావిస్తూ, ప్రకృతిని తల్లి రూపంలో పూజించే గిరిజన విశ్వాసం ఈ జాతరలో స్పష్టంగా దర్శనమిస్తుంది. దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు, గిరిజనులు, పరిశోధకులు, పర్యాటకులు ఈ జాతరకు తరలివస్తారు. ఇది ఒక జాతరగా మొదలై, కాలక్రమంలో జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక ఉత్సవంగా ఎదిగింది. అయితే ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ జాతర గతంలో మౌలిక సదుపాయాల కొరతతోనే కొనసాగింది. రహదారుల లేమి, వైద్య సౌకర్యాల లోపం, తాగునీటి సమస్యలు, భద్రతా ఏర్పాట్ల అసమర్థత భక్తులకు ఇబ్బందులు కలిగించాయి. ఈ పరిస్థితిని మార్చాలన్న స్పష్టమైన సంకల్పంతో ఈసారి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నాగోబా జాతరకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజల విశ్వాసాన్ని పాలనా బాధ్యతగా భావిస్తూ, జాతరను రాష్ట్ర ప్రతిష్ఠకు ప్రతీకగా నిలపాలన్న దృక్పథంతో సమగ్ర కార్యాచరణను అమలు చేస్తోంది. గత అనుభవాల దృష్ట్యా ముందస్తు ప్రణాళికలను రూపొందించి, భక్తుల సౌకర్యం కేంద్రంగా ఏర్పాట్లను చేపట్టింది. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక రహదారుల నిర్మాణం, విస్తృత పార్కింగ్ సదుపాయాలు, బస్సు రూట్ల పునర్వ్యవస్థీకరణ, ప్రత్యేక షటిల్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. వెయ్యికిపైగా బస్సులతో షటిల్ సేవలు అందిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టింది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నాగోబా జాతరలో ఆరోగ్య సేవలు అత్యంత కీలకం. అందుకే ప్రభుత్వం 24 గంటల వైద్య శిబిరాలు, మొబైల్ హాస్పిటల్స్, 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 500 మెడికల్ టీంలు, 50 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా సిద్ధమయ్యింది. తాగునీటి కోసం 1000 (వెయ్యి)కి పైగా ట్యాంకర్లు, వాటర్ పాయింట్లు ఏర్పాటు చేయడంతోపాటు పరిశుభ్రత కోసం 1,000 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించింది. ప్రజారోగ్యాన్ని కేంద్రంగా ఈ చర్యలు పాలనలో మారుతున్న దృక్పథానికి సంకేతంగా చూడాలి. భద్రతా ఏర్పాట్లలోనూ ప్రభుత్వం రాజీపడలేదు. 5 వేల మంది పోలీసులు, 2 వేల హోంగార్డులు, మహిళా పోలీస్ బృందాలు విధుల్లో పాల్గొంటున్నాయి.



# అప్పుడు గుహలు.. ఇప్పుడు బంకర్లు: ఉగ్రవాదుల కొత్త పన్నాగాలు..!

భద్రతా బలగాలకు చిక్కకుండా ఉగ్రవాదులు కొత్తకొత్త పన్నాగాలు పన్నుతున్నారు. ఉగ్రదాడులకు ముందు వారు దాక్కొనేందుకు గుహలకు బదులుగా బంకర్లను వాడుతున్నారు. జమ్మూకశ్మీర్ రాజౌరీలో సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు విస్తుపోయే విషయాలను గుర్తించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఉగ్రవాదులు తాము నక్కే ప్రదేశాల విషయంలో మార్పులు చేసుకుంటున్నారు. తమ హైడవుట్స్‌గా గతంలో గుహలను ఉపయోగించుకున్న ఆ మూకలు.. అండర్‌గ్రౌండ్ బంకర్లను వాడుతున్నారు. గతేడాది కశ్మీర్ లోయలోని కుల్గామ్ అడవుల్లో నిర్వహించిన సెర్చ్ అండ్ కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు ఈ విషయాన్ని గుర్తించాయి. అవన్నీ తాత్కాలిక నిర్మాణాలు. భూమిని తవ్వి, దుంగలతో వాటిని నిర్మించుకున్నారు. చత్రు ప్రాంతంలో 12 వేల అడుగుల ఎత్తులో ఈ ఏడాది ప్రారంభంలో కూడా అలాంటి బంకర్ ఒకటి భద్రతా సిబ్బంది కంటపడింది. ఒకేసారి నలుగురు ఉండేంత విశాలంగా అది ఉంది. కొన్ని నెలల పాటు సరిపడా త్యావసరాలను అందులో నిల్వ చేసుకున్నట్లు బలగాలు వెల్లడించాయి. జోజి లా సొరంగ మార్గం పనులు పూర్తి ఉగ్రవాదులు గుహలు తాత్కాలిక బంకర్లకే పరిమితం కాకుండా దట్టమైన అడవుల్లో ఎక్కువ కాలం మన్నిక ఉండే పక్కా బంకర్ల నిర్మిస్తున్నారని భద్రతా వర్గాలు వెల్లడించాయి. ఎక్కువకాలం అజ్ఞాతంలో ఉండేందుకు వీలుగా, ఆశ్రయం కోసం స్థానికుల మీద ఆధారపడకుండా ఉండేలా అవి ఉపయోగపడనున్నాయి. ఉగ్రవాదులు నక్కారనే ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా మే 22 నుంచి సీఆర్‌పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు ఆపరేషన్ షెరువాలీ పేరిట రాజౌరీలోని అటవీ ప్రాంతంలో గాలింపుచర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రమూకలకు, బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఉగ్రవాదులు దట్టమైన అడవిలోకి పారిపోయారు. రాజౌరీలోని గంబీర్ ముగ్లన్, డొరిమల్ ప్రాంతంలో ఉన్న హైడవుట్‌లో ఆశ్రయం పొందుతూ ఉండొచ్చని భద్రతా సిబ్బంది అనుమానిస్తున్నారు. ఉగ్రవాదులుతాము నక్కే ప్రదేశాల విషయంలో మార్పులు చేసుకుంటు న్నారు. తమ హైడవుట్స్‌గా గతంలో గుహలను ఉపయోగించుకున్న ఆ మూకలు.. అండర్‌గ్రౌండ్ బంకర్లను వాడుతున్నారు. గతేడాది కశ్మీర్ లోయలోని కుల్గామ్ అడవుల్లో నిర్వహించిన సెర్చ్ అండ్ కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు ఈ విషయాన్ని గుర్తించాయి. అవన్నీ తాత్కాలిక నిర్మాణాలు. భూమిని తవ్వి, దుంగలతో వాటిని నిర్మించుకున్నారు. చత్రు ప్రాంతంలో 12 వేల అడుగుల ఎత్తులో ఈ ఏడాది ప్రారంభంలో కూడా అలాంటి బంకర్ ఒకటి భద్రతా సిబ్బంది కంటపడింది. ఒకేసారి నలుగురు ఉండేంత విశాలంగా అది ఉంది.

# రెండో విడత చర్చలకు సిద్ధం వెల్లడించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చర్చలకు ఇరాన్ తిరస్కరణ




పాకిస్తాన్‌కు వెళ్లనున్న యూఎస్ ప్రతినిధులు
అమెరికాకు ఇజ్రాయిల్ గొప్ప మిత్రదేశం : ట్రంప్
చాలా దూరంలో తుది ఒప్పందం : ఇరాన్

బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసేస్తాం : హౌతీలు

న్యూయార్క్ / టెహ్రాన్ : పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో రెండో విడత చర్చలకు సిద్ధమని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని ఆరోపిస్తూ, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో జరిపే చర్చల కోసం అమెరికా ప్రతినిధులు సోమవారం ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నారని ట్రంప్ ప్రకటించారు. ఆదివారం సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్‌లో..
ఇస్లామాబాద్‌లో ఇరాన్ ప్రతినిధులతో జరగనున్న రెండో విడత ముఖాముఖి చర్చలకు అమెరికా ఏ అధికారులను పంపుతుందో ట్రంప్ వివరంగా చెప్పలేదు. గత వారాంతంలో జరిగిన చర్చలలో అమెరికా ప్రతినిధి బృందానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాయకత్వం వహించారు. కానీ ఆ చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగిశాయి. బుధవారం ముగియనున్న రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని, శనివారం హార్ముజ్ జలసంధిలో కాల్పులు జరపడం ద్వారా ఇరాన్ ఉల్లంఘించిందని ట్రంప్ ఆరోపించా రు. అమెరికా అందిస్తున్న ఒప్పందంలోని నిబంధనలను అంగీకరించకపోతే ఇరాన్‌లోని పౌర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు. "మేం చాలా సరసమైన, సహేతుకమైన ఒప్పందాన్ని అందిస్తు న్నాం. వారు దానిని అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే, వారు అంగీకరించకపో తే, యూఎస్..ఇరాన్‌లోని ప్రతి ఒక్క విద్యుత్ ప్లాంటును, ప్రతి ఒక్క వంతెననూ నాశనం చేయబోతోంది" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో రాశారు.

# ఆ సంకేతం ఇరాన్ ట్రాప్ అనుకొన్నాం: ట్రంప్



ఇరాన్‌లో కూలిపోయిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ పైలట్‌ను కాపాడే ఆపరేషన్ సమయంలో కొంతసేపు టెన్షన్ నెలకొన్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. ఆ ఫైటర్ జెట్ నుంచి ఎజెక్ట్ అయిన రెండో పైలట్ ఇరాన్ దళాల నుంచి తప్పించుకొని.. పర్వతాల్లో దాక్కొన్నాడని.. తొలుత అమెరికా నిఘా విభాగం అతడి లొకేషన్‌ను గుర్తించినట్లు పేర్కొన్నారు. కానీ, అతడి వద్ద నుంచి వచ్చిన సందేశం తమను గందరగోళంలో పడేసిందని ట్రంప్ తెలిపారు. రేడియో సిగ్నల్స్‌లో 'భగవంతుడిదే శక్తి' అన్నట్లు వినిపించిందని.. అది ముస్లింలు మాట్లాడినట్లు అనిపించిందన్నారు. ఆ తర్వాత ఆ సిగ్నల్‌ను 'గాడ్ ఈజ్ గుడ్'గా మిలిటరీ అధికారులు వెల్లడించారు. దీంతో అతడు ఇరాన్ దళాలకు దొరికిపోయి ఉంటాడని అనుమానించారు. వారే తప్పుడు సిగ్నల్స్‌ను ట్రాన్స్‌మిట్ చేస్తున్నట్లు భావించారు. కానీ, ఆ తర్వాత సదరు పైలట్ సజీవంగానే ఉన్నాడని గుర్తించారు. వాస్తవానికి యుద్ధం, విపత్కర పరిస్థితుల్లో దళాల సభ్యులు చిక్కుకొన్నవేళ వెంటనే ముందుగా అనుకొన్న కోడ్‌ను మర్చిపోయి.. సహజసిద్ధ శైలిలో స్పందిస్తుంటారు. ఈ పైలట్ విషయంలో కూడా అలానే జరిగింది. దీంతో కొంతసేపు టెన్షన్ నెలకొన్నా.. ఆ తర్వాత వచ్చిన కోడ్ సరైనదేనని నిర్ణయించుకొని ఆపరేషన్ చేపట్టారు.

# జలుబు ఉన్నప్పుడు మజ్జిగ తాగితే...

సాధారణంగా ఇంట్లో ఎవరికైనా జలుబు లేదా దగ్గు వచ్చిందంటే, వెంటనే డైనింగ్ టేబుల్ నుండి పెరుగు, మజ్జిగ మాయమైపోతాయి. ఇవి తీసుకుంటే జలుబు ఇంకా ఎక్కువవుతుందని చాలా మంది నమ్ముతుంటారు.


అయితే ఇందులో ఎంతవరకు నిజం ఉందో శాస్త్రీయ కోణంలో విశ్లేషిస్తే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. మజ్జిగలోని వే ప్రోటీన్ శరీరానికి అవసరమైన పోషణను అందిస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. పులియబెట్టిన పాల ఉత్పత్తులు శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులను తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

వైద్యపరంగా చూస్తే.. జలుబు, దగ్గులు ప్రధానంగా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వస్తాయి. ఆహారం నేరుగా ఈ వ్యాధులను తీవ్రతరం చేస్తుందనడానికి ఎటువంటి బలమైన శాస్త్రీయ ఆధారాలు లేవు. ప్రముఖ వైద్యులు డాక్టర్ పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి వివరణ ప్రకారం.. మజ్జిగను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు, పైగా అది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మజ్జిగ తాగాలనుకునే వారు కొన్ని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. నేరుగా ఫ్రిజ్ నుండి తీసిన చల్లని మజ్జిగ తాగడం వల్ల గొంతు చికాకుకు గురై దగ్గు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మజ్జిగనే వాడాలి. మజ్జిగలో అల్లం, మిరియాలు, జీలకర్ర వంటివి కలపడం వల్ల అది జీర్ణక్రియకు తోడ్పడటమే కాకుండా, శరీరానికి హాయినిస్తుంది.

అయితే రాత్రి సమయాల్లో కంటే, మధ్యాహ్న భోజన సమయంలో మజ్జిగ తీసుకోవడం ఉత్తమం. అయితే అందరి శరీర తత్వాలు ఒకేలా ఉండవు. మీకు తీవ్రమైన గొంతు నొప్పి, టాన్సిల్స్ వాపు లేదా జలుబు తీవ్రంగా ఉన్నప్పుడు కొన్ని రోజుల పాటు మజ్జిగకు దూరంగా ఉండటమే మంచిది. అలాగే, మజ్జిగ తాగిన వెంటనే లక్షణాలు పెరుగుతున్నట్లు అనిపిస్తే మీ వ్యక్తిగత సున్నితత్వాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలి. జలుబు లేదా దగ్గు ఎక్కువ కాలం తగ్గకుండా వేధిస్తుంటే, అది ఇతర ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. అటువంటప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం అవసరం.



## మోకాళ్ల నొప్పులకు చెక్ పెట్టాలా?



వెనక్కి నడవడం అనేది వినడానికి వింతగా అనిపించినా, ఇది శరీరానికి, మెదడుకి ఒక సరికొత్త సవాలును విసురుతుంది. మనం రోజూ చేసే పనుల కంటే భిన్నంగా చేయడం లేదా కనీసం ప్రయత్నించడం వల్ల మెదడు మరియు నాడీ వ్యవస్థ వేగంగా స్పందిస్తాయి. ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మనం చేసే పనులు మన రోజంతా ఎలా గడవబోతుందో నిర్ణయిస్తాయి. సాధారణంగా అందరూ ముందుకు నడవడానికి అలవాటు పడతారు. కానీ, కేవలం 30 సెకన్ల పాటు వెనక్కి నడిస్తే మీ మెదడు, శరీరంపై అద్భుతమైన సానుకూల ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

దీనిని 'రెట్రో వాకింగ్' అని కూడా పిలుస్తారు. బ్యాలెన్స్, స్టెబిలిటీ : వెనక్కి నడవడానికి ఎక్కువ ఏకాగ్రత, నియంత్రణ అవసరం. ఇది శరీరాన్ని సమతుల్యం చేసే సామర్థ్యాన్ని పెంచుతుంది. ముఖ్యంగా వృద్ధులలో పడిపోయే ప్రమాదాలను తగ్గిస్తుంది.కొత్త కండరాల ఉత్తేజం : ముందుకు నడిచేటప్పుడు పెద్దగా పని చేయని కండరాలు వెనక్కి నడిచేటప్పుడు యాక్టివ్ అవుతాయి. దీనివల్ల లోయర్ బాడీ స్ట్రెంగ్త్ పెరుగుతుంది.మోకాళ్ల నొప్పుల నివారణ : ఫిజియోథెరపీలో దీనిని ఒక చికిత్సగా వాడతారు.

## నిద్రపోయే ముందు పసుపు పాలు తాగితే బాడీలో ఏం జరుగుతుందో తెలుసా?

పసుపు పాలు.. మన ఇంట్లో ఉండే అద్భుతమైన ఔషధం. రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి మనం వెంటనే చేసే పని ఇదే. కానీ, ఆరోగ్యకరమైన ఈ పానీయాన్ని మీరు తాగే సమయం లేదా పద్ధతి తప్పైతే.. అది మీ శరీరానికి మేలు చేయడం పక్కన పెడితే, కీడు చేసే అవకాశం ఉంది. శతాబ్దాలుగా భారతీయ ఇళ్లలో పసుపు పాలు ఒక సంప్రదాయ ఔషధంగా కొనసాగుతున్నాయి.

రోగనిరోధక శక్తిని పెంచడంలో, గాయాలను మాన్పడంలో, రాత్రిపూట మంచి నిద్రను అందించడంలో దీనికి మించిన చిట్కా లేదని నమ్ముతారు. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థంలోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి.

అయితే ఆరోగ్యకరమైన ఈ పానీయాన్ని తప్పుడు పద్ధతిలో లేదా తప్పుడు సమయంలో తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.చాలా మందికి పసుపు పాలు తాగిన వెంటనే పడుకునే అలవాటు ఉంటుంది. కానీ పాలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. పాలు తాగిన వెంటనే నిద్రపోతే జీర్ణక్రియ మందగించి ఎసిడిటీ, కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. పడుకోవడానికి కనీసం 1-2 గంటల ముందే పాలు తాగడం ఉత్తమం. ఎక్కువ పసుపు వాడితే ఎక్కువ ఆరోగ్యం అనుకోవడం పొరపాటు. పసుపును అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో అసౌకర్యం, గ్యాస్, కడుపు నొప్పి, కొన్ని సందర్భాల్లో విరేచనాలు కూడా సంభవించవచ్చు. రోజుకు చిటికెడు లేదా అర స్పూన్ కంటే ఎక్కువ పసుపు వాడకూడదు. కొంతమంది ఖాళీ కడుపుతో



పసుపు పాలు తాగుతుంటారు. సున్నితమైన కడుపు ఉన్నవారికి ఇది సరిపడదు. దీనివల్ల కడుపులో చికాకు, ఎసిడిటీ లేదా అసౌకర్యం కలగవచ్చు. పసుపు పాలలోని పూర్తి ప్రయోజనాలు శరీరానికి అందాలంటే ఒక చిన్న చిట్కా పాటించాలి. పసుపు పాలు తయారు చేసేటప్పుడు అందులో కొద్దిగా నల్ల మిరియాల పొడి కలపండి. మిరియాలు కలపడం వల్ల పసుపులోని కర్కుమిన్‌ను శరీరం త్వరగా గ్రహిస్తుంది.


## అజీర్తికి చెక్ పెట్టే అద్భుతమైన ఆకులు...!



మన చుట్టూ ప్రకృతి ప్రసాదించిన అనేక మొక్కలు ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా మనకు ఈజీగా లభించే కొన్ని రకాల ఆకులు చర్మ సమస్యలకు, జీర్ణక్రియకు అద్భుతమైన పరిష్కారంగా పనిచేస్తాయి. రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే, ఇంట్లోనే లభించే ఈ సహజసిద్ధమైన ఆకులను ఉపయోగించడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఆరోగ్యాన్ని, అందాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ప్రస్తుత కాలంలో కాలుష్యం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల చర్మ సమస్యలు, జీర్ణ సంబంధిత ఇబ్బందులు సర్వసాధారణం అయ్యాయి. వీటికి ఖరీదైన మందులు వాడటమే కాకుండా, మన వంటింట్లో లేదా పెరట్లో దొరికే కొన్ని పచ్చని ఆకులతో శాశ్వత పరిష్కారం పొందవచ్చు. వేపను 'సర్వరోగ నివారిణి' అని పిలుస్తారు.

వేప ఆకులను పేస్ట్‌లా చేసి మొటిమలపై రాస్తే అవి త్వరగా తగ్గిపోతాయి. చర్మంపై వచ్చే వేడి గడ్డలు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. తులసి కేవలం పవిత్రమైన మొక్క మాత్రమే కాదు, గొప్ప ఔషధం కూడా. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. తులసి రసాన్ని ముఖానికి రాయడం వల్ల చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది.

## సమంత 'మా ఇంటి బంగారం' భారీ హిట్టేనా..!




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత తక్కువ కాలంలోనే ఇండస్ట్రీలో గోల్డెన్ లెగ్ గా మారిపోయారు. ఆమె చేసిన దాదాపు అన్ని సినిమాలు సూపర్ డూపర్ హిట్సే.. బ్రహ్మోత్సవం, రామయ్య వస్తావయ్యా, శాకుంతలం సినిమాలు తప్పించి మిగతా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచిన సంగతి తెలిసిందే. 'ఏ మాయ చేశావే' సినిమాతో టాలీవుడ్ లో కెరీర్ ను ప్రారంభించారు సమంత. ఆ తర్వాత బృందావనం, దూకుడు, ఈగ, అత్తారింటికి దారేది, మనం, రంగస్థలం, మహానటి, ఓ బేబీ, యశోద ఇలా వరుస బ్లాక్ బస్టర్స్ కొట్టి.. హీరోయిన్లలో ఎవరికీ లేని క్రేజ్ ను సొంతం చేసుకున్నారు సమంత. ఓ బేబీ చిత్రంతో సోలో హీరోయిన్ గా బాక్సాఫీస్ వద్ద రూ. 50 కోట్లకు పైగా వసూలు చేసి తన స్టామినా ఏంటో నిరూపించారు సమంత. ఈ సినిమాకు నందిని రెడ్డి దర్శకత్వం వహించారు. అయితే ఇప్పుడు మరోసారి నందిని రెడ్డి- సమంత కాంబోలో వస్తున్న చిత్రం'మా ఇంటి బంగారం'.. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా జూన్ 19 న గ్రాండ్ గా రిలీజ్ కు సిద్ధమైంది. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్, సాంగ్స్ సినిమాపై పాజిటివ్ బజ్ ను క్రియేట్ చేశాయి. సమంత హోమ్ బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మించిన మొదటి సినిమా కావడంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో శ్రీముఖి, లక్ష్మి, మంజూష, గుల్షన్ దేవయ్య, గౌతమి, ఆనంద్, శ్రీనివాస్ గవిరెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఇక ఇటీవల ఈ మూవీ సెన్సార్ పూర్తయింది. ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూఏ సర్టిఫికెట్ ను జారీ చేసింది. అలాగే ఈ సినిమా రన్ టైమ్ 2 గంటల 34 నిమిషాలుగా ఉంది. సమంత 'మా ఇంటి బంగారం' ఫస్ట్ రివ్యూ చూస్తే.. సామ్ పవర్ ఫుల్ రౌద్రరూపం, మైండ్ బ్లోయింగ్ ట్విస్టులతో ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఊచకోత కోయడం ఖాయంగా కనిపిస్తోంది.

# రెబెల్ స్టార్ ఫౌజీ.. ఆ సీన్స్ మాములుగా ఉండవట




ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రాలలో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఫౌజీ' ఒకటి. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో ప్రభాస్ బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ ఆర్మీ సైనికుడిగా కనిపించనున్నాడు. అయితే, హను రాఘవపూడి 'సీతారామం' వంటి క్లాసిక్ లవ్ స్టోరీలను తెరకెక్కించడంలో దిట్ట. ఇప్పుడు ఫౌజీ కూడా అలాగే ఉండబోతుందని తెలుస్తోంది. నిజానికి ఈ సినిమా యుద్ధంలో పుట్టిన ప్రేమకథగా రానుందని ముందు నుంచి ప్రచారంలో ఉంది. లేటెస్ట్‌గా.. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చే యాక్షన్‌తో పాటు.. ప్రభాస్, హీరోయిన్ ఇమాన్వి మధ్య వచ్చే రొమాన్స్ మరియు ఎమోషనల్ లవ్ స్టోరీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని చిత్ర యూనిట్ వర్గాల సమాచారం. యాక్షన్, ఎమోషన్, రొమాన్స్‌ను సమపాళ్లలో కలిపి హను రాఘవపూడి ఈ చిత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారట. ముఖ్యంగా ప్రభాస్ సైనికుడి లుక్ మాత్రం మామూలుగా ఉండదని టాక్. ఇప్పటి వరకు ప్రభాస్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు.

## అన్ని వర్గాలను అలరించే సరికొత్త ప్రేమకథ...

హర్షిత్ రెడ్డి హీరోగా నటించిన నయా సినిమా 'దీవాన'. అర్వ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మించారు. హీరోయిన్ స్నేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి ఈ సినిమాతో పరిచయం కానున్నారు. ఈ సినిమా గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 19న థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి మీడియాతో పలు సినీ విశేషాలను షేర్ చేసుకున్నారు. పదేళ్ల కిందట వచ్చిన ప్రయో గాత్మక చిత్రం 'మిణు గురులుచిత్రానికి అసిస్టెంట్ గా పనిచేశా. పదేళ్లకుపైగా ఓ కార్పొరేట్ కంపె నీలో ఉద్యోగం చేశాను.

చిన్న డెమో ఫిల్మ్స్, సాంగ్స్, షార్ట్స్ ఫిల్మ్స్ చేశా. ఈ 'దివాన కథ జెమిని టీవీలో ఓ యాంకర్ ను చూసి రాసుకున్నా. ఆమె రోజూ టీవీలో వచ్చేంది. ఎంబీఏ పూర్తి చేశాక జాబ్ కోసం ప్రయత్నించకుండా సినిమా కోసం ఆగిపోయా. పొద్దున లేస్తే టీవీ చూస్తుండగా యాంకర్ కనిపించింది. వెళ్లి ఆ అమ్మాయిని కలిస్తే ఎట్లుండది, కలిస్తే ఏమవ్వొచ్చు, గుర్తుతెలియని వ్యక్తి వెళ్లి కలిస్తే ఏం జరుగుతుందనే ఆలోచన తట్టింది. దీంట్లో ఏమోషనల్ ప్లస్ కమర్షియల్ కథ ఉంది. ఇది రాయాలని అనుకున్నా. నా కథలో హీరోది వన్ సైడ్ లవ్వే. ఎక్స్ట్రోవర్ట్ గా హీరోయిన్ వెనుక పడుతుంటాడు. సెకండాఫ్ లో వన్ సైడ్ లవ్వే ఉంటుంది కానీ వెనుక పడేది ఉండదు. ఒక్క మాటలో చెప్పాలంటే సరికొత్త



ప్రేమకథ ఇది. ఇలాంటి ప్రేమకథని చూసి ఉండరు. ? ఈ సినిమాలో ఆరు పాటలుం టాయి. మూడు ఫైట్లు ఉంటాయి. ప్రతి మనిషిని టార్గెట్ చేసి తీసిన సినిమా ఇది. లవ్, ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఎమోషన్స్ బాగా నచ్చుతాయి. ఈ కథకి హర్షిత్ రెడ్డి పక్కా యాప్ట్. ఇందులో తను ఎంతో బాగా నటించాడు. అలాగే మా కథానాయిక స్నేహ మణిమేగలై కూడా అద్భుతంగా నటించింది.

## రీఎంట్రీ ఇస్తున్న 'గ్లామర్ బ్యూటీ'.....!



దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించింది ప్రముఖ నటి "హన్సిక". బాలనటిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, చిన్న వయస్సులోనే ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు. ఎన్టీఆర్‌తో 'కంత్రి', రామ్‌తో 'మస్కా'.. 'సీతారాముల కళ్యాణం', 'సమ్‌థింగ్ సమ్‌థింగ్', ఓ మై ఫ్రెండ్.. వంటి వరుస క్రేజీ ప్రాజెక్టులతో టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్ గా ఎదిగింది. కేవలం తెలుగులోనే కాకుండా కోలీవుడ్‌లోనూ స్టార్ హీరోల సరసన నటించి జూనియర్ ఖుష్బూగా పేరు సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్న సమయంలోనే హన్సిక డిసెంబర్ 2022లో ప్రముఖ వ్యాపారవేత్త సోహెల్ ఖతురియాను అంగరంగ వైభవంగా వివాహం చేసుకుంది. అయితే పెళ్లయిన కొద్దిరోజులకే తీవ్ర అభిప్రాయ భేదాల వల్ల జూలై 2024 నుంచి వీరిద్దరూ విడిగా ఉంటున్నట్లు వార్తలు వచ్చాయి. మనస్పర్థలు తొలగకపోకపోవడంతో, పరస్పర అంగీకారంతో విడిపోవడమే మంచిదని చివరకు భావించారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com